


'ఫసల్‌బీమా' అమలు చేసే వరకు పోరాటం ఆగదు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియాపై కుట్రలు: కారుమూరు

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 07 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 మంగళవారం 03-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## 'బీఆర్ నాయుడు నీలాంటి వాడిని మనిషిలా కూడా చూడను'



- అశ్లీల వీడియో బయటపడితే డీప్ ఫేక్ అనడం సిగ్గుచేటు: భూమన
- ఆయనో కామ నాయుడు.. సకల కళావల్లభుడు
- శ్రీవారికి సేవ చేసే అవకాశం వస్తే ఆలయంలో రాజకీయాలు చేశాడు
- వైఎస్ జగన్‌పై ఆయన చేసిన తప్పుడు ప్రచారానికి దేవుడే శిక్ష విధించాడు
- దేవుడిని రాజకీయాల్లోకి లాగే వారంతా ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలి

'బీఆర్ నాయుడు నువ్వు నా కాలి గోటికి కూడా సరిపోవు. బీఆర్ నాయుడు నీలాంటి వాడిని మనిషిలా కూడా చూడను'అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మిగతా 2లో

## బీఆర్ నాయుడు తప్పు చేసి

# అదిరేది లేదు.. బెదిరేది లేదంటారా?

### శానా కాలం యాదుంటది!

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపాటు

తన అక్రమ సంబంధాలతో సమాజానికేం నష్టం అంటూ బరితెగింపు

సీఎం చంద్రబాబు ఆయనతో రాజీనామా చేయించాలి

డీప్ ఫేక్ వీడియోలంటూ ఇప్పటికీ కాపాడాలని చూడటం సిగ్గుచేటు

నాయుడుకు టీటీడీ చైర్మన్ పదవి పోయేకాలం దగ్గర పడింది



కామంతో కళ్లు మూసుకు పోయి, తప్పు చేసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాల్సింది పోయి, అదిరేది లేదు.. బెదిరేది లేదని కోట్లాది మంది భక్తులను ఉద్దేశించి చెప్పడం అత్యంత దారుణమని మిగతా 2లో

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన

# ఏపీ ప్రజలు ఆందోళనకు గురికావొద్దు

### గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొస్తాం

గల్ఫ్ దేశాల్లో భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సంయమనం పాటించాలని సూచన

ఇండియన్ ఎంబసీలో ఆయా దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులు అందరూ నమోదు చేసుకోవాలని వినతి

ఏ విధమైన తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా, స్థానిక అధికారులు, అధికారిక మీడియా ప్రకటనల సమాచారం మాత్రమే తీసుకోవాలన్న మంత్రి శ్రీనివాస్



ఇరాన్, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో ఉన్న భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం, భారత విదేశాంగ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని కావున గల్ఫ్ దేశాల్లో ఉన్న ఏపీ ప్రజలు ఆందోళన చెందాల్సిన మిగతా 2లో

## అటల్ జీ ది అత్యుత్తమ వ్యక్తిత్వం



- మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు.
- ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. మిగతా 2లో

బాణసంచా ప్రమాదాల నివారణపై శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలని సూచన

విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం

న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన

అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి

రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు.

ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## ప్రజల్లో 90 శాతం

# సంతృప్తి ఉండాల్సిందే


### ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80-90 శాతం సంతృప్తి ఉండాలి

### అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు

### దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

### దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

### రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్స్ మరమ్మతులకు ఆదేశం



ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

## భారత్ ఎప్పుడూ

# శాంతికి కట్టుబడి ఉంటుంది

దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలనేది మన దేశ విధానమని వ్యాఖ్య

పశ్చిమాసియా దేశాలలో ఉన్న మన పౌరుల భద్రతపై కేంద్ర అప్రమత్తంగా ఉందన్న ప్రధాని

పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మన దేశ చిరకాల విధానమని ఆయన గుర్తుచేశారు.




పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మిగతా 2లో

# 48 మంది ఇరాన్ నేతలను లేపేసాం : ట్రంప్



ఇరాన్ పై జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన 48 మంది కీలక నేతలను హతమార్చినట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఇరాన్ పై జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన 48 మంది కీలక నేతలను హతమార్చినట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.ట్రంప్ చేసిన ఈ సంచలన ప్రకటన మిడిల్ ఈస్ట్ యుద్ధ గమనాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇరాన్ యొక్క అగ్రశ్రేణి నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని అమెరికా జరిపిన ఈ మెరుపు దాడులు ఆ దేశ సైనిక, రాజకీయ, అణు కార్యక్రమ వ్యవస్థలను మిగతా 2లో



# ఈ హత్య కిరాతకమైన చర్య

అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

ఈ ఘటనను సినికల్ మర్డర్ గా అభివర్ణించిన పుతిన్

ఖమేనీ కుటుంబ సభ్యులు మరియు సైనిక అధికారులు కూడా మృతి

అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అంటూ రష్యా అధ్యక్షుడు లేఖ

ఇది తమ చట్టబద్ధమైన హక్కు అంటూ ఇరాన్ ప్రతీకార హెచ్చరికలు

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని 'సినికల్ మర్డర్' (కిరాతక హత్య)గా అభివర్ణించిన పుతిన్.. ఇది అంతర్జాతీయ చట్టాలను, మానవత్వాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు పుతిన్ మిగతా 2లో

## పనులు సకాలంలో పూర్తి చేయలేకపోతే వెళ్లిపోవాలి



- అమరావతి పనులు ఆలస్యం.. మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం
- త్వరగా పూర్తి చేయాలని, చేయలేకపోతే వెళ్లిపోవాలని అసహనం వ్యక్తం చేశారు.
- పనులు ఆలస్యంపై అక్కడ పని చేస్తున్న ఇద్దరు ప్రతినిధులపై మండిపడ్డారు

అమరావతి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా పూర్తి చేయాలని, మిగతా 2లో

విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ప్రయాణికులు

మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు.

గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.

అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు.

గల్ఫ్ దేశాల నుంచి ప్రవాస ఆంధ్రులను వెంటనే రప్పించాలని ప్రభుత్వానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డివిజ్ఞప్తి చేశారు

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను

# సురక్షితంగా తీసుకురావాలి

### ప్రవాస ఆంధ్రులను వెంటనే రప్పించండి

### యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన

### కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి

### కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

విమానాల నిలిపివేతతో గల్ఫ్ దేశాల్లో చాలా మంది ప్రవాస ఆంధ్రులు చిక్కుకుపోయారని, వారందరినీ త్వరగా రాష్ట్రానికి రప్పించాలని చెప్పారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి మిగతా 2లో

## ఇది రాజకీయ అంశం కాదు... అందరం కలిసి పోరాడదాం



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.
- వైఎస్ జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.78 అడుగులు నిర్మిస్తుంటే.. చంద్రబాబు వచ్చి దాన్ని 41 అడుగులకు కుదించారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయాలన్నీ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని మిగతా 2లో

## 48 మంది ఇరాన్ నేతలను లేపేసాం : ట్రంప్

కోలుకోలేని దెబ్బ తీశాయి. ట్రంప్ వెల్లడించిన వివరాల ప్రకారం.. హతమార్చబడిన 48 మంది కీలక నేతల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కి చెందిన అత్యున్నత కమాండర్లు, క్షిపణి సాంకేతిక నిపుణులు, విదేశీ కార్యకలాపాలను పర్యవేక్షించే వ్యూహకర్తలు ఉన్నారు. ఈ ఆపరేషన్ కేవలం ఒక సైనిక చర్య మాత్రమే కాదు, ఇరాన్ ప్రభుత్వ నిర్ణయాధికార శక్తిని క్షీణింప చేయడానికి అమెరికా వేసిన ఒక అతిపెద్ద ఎత్తుగడ. ఏకకాలంలో ఇంతమంది అగ్రశ్రేణి మేధావులను, యోధులను కోల్పోవడం వల్ల ఇరాన్ సైనిక యంత్రాంగం ప్రస్తుతం తీవ్ర గందరగోళంలో పడిపోయింది.ఈ దాడులు జరిగిన తీరు ఇరాన్ యొక్క నిఘా వ్యవస్థలోని లోపాలను కూడా ఎత్తిచూపుతున్నాయి. అత్యంత రహస్యంగా భావించే బంకర్లు, కమాండ్ సెంటర్ల సమాచారాన్ని అమెరికా సేకరించి, అత్యున్నత ఖచ్చితత్వంతో కూడిన క్షిపణుల ద్వారా ఈ దాడులను నిర్వహించింది. ట్రంప్ తన ప్రకటనలో "ఇరాన్ ఇకపై ప్రపంచానికి ముప్పుగా ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం" అని స్పష్టం చేశారు.

## ఈ హత్య కిరాతకమైన చర్య

లేఖ రాశారు. ఖమేనీని రష్యాలో అత్యుత్తమ రాజనీతిజ్ఞుడిగా గుర్తుంచుకుంటామని, ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని ఆ లేఖలో కొనియాడారు. శనివారం జరిగిన ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, పలువురు సీనియర్ సైనిక అధికారులు మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది.ఈ ఘటనతో ఇరాన్ 40 రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. తమ నాయకుడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవడం తమ చట్టబద్ధమైన హక్కు, బాధ్యత అని ఇరాన్ స్పష్టం చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అధినేతలు స్పందిస్తూ.. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగాలని సూచించారు. ఖమేనీ మరణం ప్రపంచ రాజకీయాల్లో, ముఖ్యంగా రష్యా-ఇరాన్ సంబంధాల్లో కీలక మార్పులకు కారణం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు

### 'బీఆర్ నాయుడు నీలాంటి వాడిని మనిషిలా కూడా చూడను'

ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం తిరుపతి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు ఓ మహిళతో పలు ప్రాంతాల్లో సన్నిహితంగా ఉన్న వీడియోలు, ఫొటోల్ని మీడియా ఎదుట విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'తనపై డీప్ ఫేక్ వీడియోతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని బీఆర్ నాయుడు చేసిన వ్యాఖ్యలపై భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అది డీప్ ఫేక్ వీడియో కాదు. ఫ్యాక్ట్ చెక్ చేసిన తర్వాతనే మేం ఆ వీడియోలపై మాట్లాడాం. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి. టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని అడిగాం.2019లో వీడియోలోని మహిళ చంద్రబాబుకు లేఖ రాశారు. ఆ లేఖలో బీఆర్ నాయుడు భయంకరమైన మహిళా వ్యసనపరుడని చెప్పారు. లెటర్‌లో రాసిన ప్రతి అక్షరానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఆ లేఖతో బీఆర్ నాయుడు కంటతడి పెట్టుకుంటే నేను ఆయన్ను నమ్మాను. కానీ ఇప్పుడు వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. విచారణ జరిపిస్తే అసలు రంగు బయటపడుతుంది. టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేయాలి. రాజీనామా చేయకుంటే మరిన్ని వాస్తవాలు బయటకొస్తాయని భూమన కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు.

## అటల్ జీ ది అత్యుత్తమ వ్యక్తిత్వం

ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు.వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

### పనులు సకాలంలో పూర్తి చేయలేకపోతే వెళ్లిపోవాలి

చేయలేకపోతే వెళ్లిపోవాలని అసహనం వ్యక్తం చేశారు.అమరావతిలో గెజిటెడెట్ అధికారులు కోసం క్వార్టర్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ పనులను షాపూర్ జీ పల్లోంజీ కన్ స్ట్రక్షన్ సంస్థ ఆలస్యంగా నిర్మిస్తోంది. దీంతో మంత్రి నారాయణ ఈ పనులను పరిశీలించారు. పనులు ఆలస్యంపై అక్కడ పని చేస్తున్న ఇద్దరు ప్రతినిధులపై మండిపడ్డారు.అమరావతి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం చూస్తుంటే.. తమరెందుకు ఆలస్యం చేస్తున్నారంటూ నిలదీశారు. షాపూర్ జీ పల్లోంజీ కన్ స్ట్రక్షన్ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను వెంటనే పంపాలని సూచించారు. అలాగే తమ మేనేజ్‌మెంట్ వచ్చి సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడాలని, పనుల ఆలస్యంపై సంజాయిషీ ఇవ్వాలని మంత్రి నారాయణ ఆదేశించారు.రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు ఆలస్యం చేస్తున్నారంటూ కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో మంత్రి పర్యటించారు. నేలపాడు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూప్-డి ఉద్యోగుల క్వార్టర్స్‌తో పాటు వివిధ నిర్మాణాలను పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై మంత్రి నారాయణ అసహనం వ్యక్తం చేశారు.షాపూర్ జీ పల్లోంజీ కన్స్ట్రక్షన్ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను వెంటనే పంపించేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆ సంస్థ యాజమాన్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి(జవీ జఋ్ముఅంతీుఋెఎబ ఛీుఋంబ) పనుల ఆలస్యంపై సంజాయిషీ ఇవ్వాలని మంత్రి నారాయణ ఆదేశించారు. రాజధాని నిర్మాణాలు వేగంగా, నాణ్యతగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు మంత్రి సూచించారు.

### ఇది రాజకీయ అంశం కాదు... అందరం కలిసి పోరాడదాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.78 అడుగులు నిర్మిస్తుంటే.. చంద్రబాబు వచ్చి దాన్ని 41 అడుగులకు కుదించారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎత్తు కుదిస్తుంటే చంద్రబాబు కిమ్మనలేదన్నారు. ప్రతీ రైతు దీని గురించి ప్రశ్నించాలి.. ప్రతీ ఇంట్లో చర్చ జరగాలి.. ఇది రాజకీయ సమస్య కాదని సజ్జల తెలిపారు.'మన హక్కును మనం రక్షించుకునేందుకు చేస్తున్న పోరాటం ఇది. ప్రతి ఒక్కరూ కింది స్థాయి టీడీపీ నాయకుడి నుంచి చంద్రబాబు వరకూ వారిని ప్రశ్నించాలి. కూటమిలో సభ్యులైన జనసేన, బీజేపీ నాయకులను సైతం ప్రశ్నించాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చంద్రబాబు వెంటనే మొదలు పెట్టాలి. పక్క రాష్ట్రం అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను చట్టపరంగా అడ్డుకోవాలి. అడ్డగోలుగా కడుతున్న ప్రాజెక్టులను ఆపించే ప్రయత్నం చేయాలి. కేంద్రంలో భాగస్వామిగా ఉంటే అదనంగా తీసుకురావాల్సింది పోయి...ఉన్నవాటిని కట్ చేస్తున్నారు. వైఎస్ జగన్ ఆనాడు కేంద్రంలో భాగస్వామి కాకపోయినా పోలవరాన్ని 45 మీటర్లకు నిర్మిస్తే..భాగస్వామిగా ఉండి చంద్రబాబు 41 మీటర్లకు కుదించేందుకు ఒప్పుకోవడం దారుణం. చంద్రబాబు 2014--19 మధ్య పోలవరం ఎత్తు తగ్గించే ప్రయత్నం చేస్తే.. జగన్ వచ్చాక పోరాడి నిధులు సాధించి 45 మీటర్ల మేర పనిచేశారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడాన్ని వదిలేసి..ఎప్పుడో దశాబ్దాలు పట్టే ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. మా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ ముందుచూపుతో చేపట్టిన ప్రాజెక్టు రాయలసీమ లిఫ్ట్..దాన్ని నిలబెట్టుకోవడం తక్షణ కర్తవ్యం. రాష్ట్ర రైతాంగంపై చంద్రబాబు కొట్టబోతున్న దెబ్బ ఎంత నష్టాన్ని చేకూరుస్తుందో ప్రజలు గమనించాలి. పక్క రాష్ట్రాలు అడ్డగోలు ప్రాజెక్టులు కడుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదో అర్థం కావడం లేదు.

### 'ఫసల్‌బీమా' అమలు చేసే వరకు పోరాటం ఆగదు

రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం అమలు చేసి పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.ఈ ఏడాదిలో సాగు చేసిన పంటలో 30 శాతం మాత్రమే దిగుబడి వచ్చిందని దీంతో రైతులు నష్టపోయి అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా పథకం అమలు చేయాలని కేంద్రం కోరితే పెడచెవిన పెట్టిందని, ప్రస్తుత కాంగ్రెస్ కూడా వారి దారిలో పోతూ రైతులను ఆదుకోవడంలో విఫలమైందని విరుచుక పడ్డారు. కంటితుడుపు చర్యగా బడ్జెట్‌లో అంకెలు చూపిస్తూ అచరణలో పెట్టడం లేదని మండిపడ్డారు.

### వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియాపై కుట్రలు: కారుమూరు

కల్తీ నెయ్యి, కల్తీ పాలు, కలుషిత నీటి సరఫరా వంటి వరుస ఘటనల సాక్షిగా చంద్రబాబు కుట్రలు, అధికారుల అసమర్థత, ప్రభుత్వ వైఫల్యాలు బయటపడిపోవడంతో వాటికి సమాధానం చెప్పుకోలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు మరోసారి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి స్పష్టం చేశారు.అందుకే ఎవరో పెట్టిన పోస్టును తీసుకొచ్చి వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబును మార్ఫింగ్ ఫొటోలతో కించపర్చారంటూ వర్ల రామయ్య నేతృత్వంలో టీడీపీ నాయకులు సీఐడీకి ఫిర్యాదు చేశారని ఆయన వెల్లడించారు. నిజానికి మార్ఫింగ్‌ల సంస్కృతి, తప్పుడు ప్రచారంతో వ్యక్తిత్వ హననం చేసే కుట్రలకు చంద్రబాబే ఆద్యుడని, వందల కోట్ల అవినీతి సొమ్ముతో వేల మంది సైకోలకు జీతాలిచ్చి ప్రోత్సహిస్తున్నాడని ఆరోపించారు.

# ప్రజల్లో 90 శాతం సంతృప్తి ఉండాల్సిందే

ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలన్నారు. అలాగే, దీపం పథకం కింద అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీకి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజారవాణాపై సమీక్షిస్తూ.. ఆర్టీసీ బస్సు సర్వీసులు బాగానే ఉన్నప్పటికీ, బస్టాండ్లలో మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్టాండ్లలో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏర్పాట్లపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. ప్రయాణికుడు బస్టాండ్‌కు వచ్చిన దగ్గరి నుంచి గమ్యస్థానం చేరేవరకూ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో టాయిలెట్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వరుస ప్రమాదాల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై చర్చిస్తూ... స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలపై ప్రజల్లో సంతృప్తి ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయతీ కలిగిన అధికారులకే బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి 'వాట్సాప్ మనమిత్ర' సేవలను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు.రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషయల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు _న్నామని చెప్పారు.అంతకుముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌ల తోనూ సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారని ఆయన కార్యాలయం ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపిందిగల్ఫ్‌దేశాల్లో నివసిస్తున్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచించారు. అవసరమైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకుని తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, అవసరమైతే వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గల్ఫ్ ప్రాంతంలోని తెలుగు అసోసియేషన్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు.ఆయన మాట్లాడుతూమధ్యప్రాచ్యంలో (పశ్చిమాసియా) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి

తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా తెలుగు వారందరినీ వెనక్కి రప్పించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, అక్కడి వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం ప్రభుత్వ బాధ్యతని, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి సత్వరమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గల్ఫ్ దేశాల నుంచి ప్రవాస ఆంధ్రులను వెంటనే రప్పించాలని ప్రభుత్వానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డివిజ్ఞప్తి చేశారు.ఇరాన్, ఇజ్రాయిల్ - అమెరికా మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై జరుగుతున్నదాడులపై ఆయన స్పందించారు. విమానాల నిలిపివేతతో గల్ఫ్ దేశాల్లో చాలా మంది ప్రవాస ఆంధ్రులు చిక్కుకుపోయారని, వారందరినీ త్వరగా రాష్ట్రానికి రప్పించాలని చెప్పారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక విమానాల ద్వారా స్వరాష్ట్రానికి తరలించాలని కోరారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు హెల్ప్ లైన్ నెంబర్లు సైతం ప్రకటించాలని వైఎస్ జగన్ తెలిపారు.అమెరికా-ఇజ్రాయిల్, ఇరాన్‌ల యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. యుద్ధం నేపథ్యంలో ప్రవాసాంధ్రుల రక్షణ అంశానికి సంబంధించి వైఎస్ జగన్ ప్రకటన చేశారు.'ఏపీకి చెందిన వేలాదిమంది గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులను తక్షణం సురక్షితంగా తీసుకురావాలి. యుద్ధం వల్ల అనిశ్చితి నెలకొనడంతో పాటు భద్రత కొరవడింది. పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు వల్ల చాలామంది ఎక్కడికక్కడి చిక్కుకుపోయి ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్‌ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా..'మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా?. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరం. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదు.

## బీఆర్ నాయుడు తప్పు చేసి అదిరేది లేదు.. బెదిరేది లేదంటారా?

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పు చేసిన బీఆర్ నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని భక్తుల నుంచి డిమాండ్లు వస్తుంటే.. ఆయన మాత్రం బరితెగించి మరీ ప్రెస్‌మీట్ పెట్టి చేసిన బాగోతాన్ని సమరి?థంచుకోవడాన్ని భక్తులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.బీఆర్ నాయుడుకు సంబంధించిన అశ్లీల వీడియోలు బయట పడినప్పుడే, వాటికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాల్సిందిపోయి.. 30 ఏళ్లుగా ఆ బంధం కొనసాగుతోందని చెప్పడం బరితెగింపు కాక మరేమిటని ప్రశ్నించారు. ఈ బాగోతం శానా కాలం యాదుంటది అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు రాజీనామా చేయమంటేనే చేస్తానని చెప్పడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. సీఎంను కూడా భక్తులు చీదరించుకుంటున్నారు 'దేవదేవుడైన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడికి ఒకరోజు సేవ చేసుకునే భాగ్యం కలిగినా చాలని, తమ జన్మ తరించిపోతుందని ప్రతి హిందువూ భావిస్తారు. అలాంటిది ప్రపంచ వ్యాప్తంగా ఉండే కోట్లాది మంది భక్తులు కొలిచే శ్రీవారి ఆలయానికి చైర్మన్ స్థానంలో ఉన్నప్పుడు ఎవరైనా అత్యంత నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో వ్యవహరించాలి.కానీ అక్రమ సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా, నా ఇష్టమొచ్చినట్టు ఉంటా.. దీనివల్ల సమాజానికి ఏం నష్టం జరిగిందని బీఆర్ నాయుడు నోటికొచ్చినట్లు మాట్లాడటం అత్యంత హేయం. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఈ వీడియోలు వెలుగులోకి వచ్?చన మరుక్షణమే బీఆర్ నాయుడుతో రాజీనామా చేయించకుండా డీప్ ఫేక్ వీడియోలంటూ పోలీసులకు ఫిర్యాదు చేయించడం చూసి చంద్రబాబును కూడా శ్రీవారి భక్తులు చీదరించుకుంటున్నారు' అని పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరితో సంబంధాలు పెట్టుకుంటావో, ఎంత మందితో తిరుగుతావో, ఎంతకాలం ఉంటావో అనేది ఆయన వ్యక్తిగత విషయమే అయినా, అత్యంత పవిత్రమైన శ్రీవారికి ఆలయ చైర్మన్‌గా ఉంటూ.. నా ఇష్టం అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడాడంటే ఆయనకు పదవి పోయే కాలం దగ్గర పడిందన్నారు.టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకి సంబంధించిన కొన్ని వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పందించారు. మూర్తి చెప్పినట్లే బీఆర్ నాయుడు చాలాకాలం యాది ఉంటారంటూ పేర్ని నాని చమత్కరించారు. అవి ఫేక్ వీడియోలని, తమద 30 ఏళ్ల బంధమని బీఆర్ నాయుడి చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నలకు పేర్ని నాని స్పందిస్తూ .. 'ఒకవైపు ఫేక్ వీడియోలు అంటారు.. మరొకవైపు వారిది 30 ఏళ్ల బంధమని బీఆర్ నాయుడే చెప్పినట్లే మీరు అంటున్నారు. సాధారణంగా ఏడేళ్ల బంధమే బలమైనది అనేది లోకరీతిన అంటుంటాం. మరి వారిది 30 ఏళ్ల బంధమైతే అది చాలా బలమైనదే' అంటూ సెటైర్లు వేశారు. 'సోషల్ మీడియాలో తిరిగేవి ఫేక్ వీడియోలు అయితే.. ఒరిజినల్ వీడియోలను బీఆర్ నాయుడు విడుదల చేయాలి. ఆ ఒరిజినల్ వీడియోలతో సమాజం నోరు మూయించండి.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఏపీ ప్రజలు ఆందోళనకు గురికావొద్దు

అవసరం లేదని రాష్ట్ర ఎన్ఆర్ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆయన ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఆయా దేశాల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులు సహా ఇతర రాష్ట్ర పౌరులు ఎవరూ కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సంయమనం పాటించాలని, త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇండియన్ ఎంబసీలో ఆయా దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులు అందరూ నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయా దేశాల్లో ఉన్న ఏపీ ప్రజలు సరైన సమాచారం తెలుసుకుని ఎప్పటికప్పుడు ఇండియన్ ఎంబసీలకు అందుబాటులో ఉండాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. గగనతలంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల కారణంగా విమానాల రవాణా ఆలస్యం అవుతోందని, త్వరలోనే విమానయాన సేవలు పునరుద్ధరిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు, ఉద్రిక్త పరిస్థితులు ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నం చేయాలని రాష్ట్ర పౌరులను మంత్రి కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇస్తున్న ఆదేశాలు, సూచనల మేరకు, ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరుపుతోందని మంత్రి తెలిపారు. ప్రభావిత దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులు అందరినీ కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులలో ఏపీ ఎన్నార్టీ హెల్ప్ లైన్ నెంబర్లు ం91 8500027678, ం91 0863 2340678 నంబర్లకు, మరింత సమాచారం కోసం **https://apn-rts.ap.gov.in/** వెబ్ సైట్ ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఏ విధమైన తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా, స్థానిక అధికారులు, అధికారిక మీడియా ప్రకటనల సమాచారం మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని మంత్రి శ్రీనివాస్ కోరారు.ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి, ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. అందుకోసం చర్యలు ఇప్పటికే చేపట్టామన్నారు.సోమవారం అమరావతిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారికి ఏపీఎన్నార్టీఎస్ కోఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

## భారత్ ఎప్పుడూ శాంతికి కట్టుబడి ఉంటుంది

మన దేశ చిరకాల విధానమని ఆయన గుర్తుచేశారు. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం పాటించాలని కోరారు.ముఖ్యంగా పశ్చిమాసియా దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని మోదీ తెలిపారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, భారత పౌరుల క్షేమం కోసం ఆయా దేశాల ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. పశ్చిమ ఆసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకరంగా ఉన్నాయని, శాంతి చర్చలు జరపడమే ఇందుకు మంచిమార్గమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు.ఇందుకు భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధంపై ఆయన హైదరాబాద్ హౌస్ లో కెనడా ప్రధానితో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్ లో స్పందించారు. రెండు ప్రజాస్వామ్య దేశాలు ఏకమైనప్పుడు, శాంతి కోసం వినిపించే ఆ గొంతు మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం దేనికీ పరిష్కారం కాదని, అన్ని వివాదాలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోందని మోదీ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయ పౌరుల రక్షణ, భద్రతను నిర్ధారించడానికి భారత్ అన్ని దేశాలతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై శాంతి స్థాపన కోసం భారత్ తన గళాన్ని ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటుందన్నారు.శనివారం (ఫిబ్రవరి 28)న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సైనిక చర్యలను ప్రకటించినప్పటి నుండి ఇరాన్ సహా పలు దేశాలపై దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటికే వందలాది మంది ప్రాణాలు కోల్పోగా, ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి .గతంలో అసదుద్దీన్ ఒవైసీ కాలేజీలు కూల్చడానికి విద్యార్థులకు పరీక్షలు ఉన్నాయంటూ సాకు చెప్పారు. మరి ఖమ్మంలో కూల్చివేతలు చేసే సమయంలో ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, వారి భవిష్యత్ గుర్తుకు రాలేదా?అని ప్రశ్నించారు. ఒవైసీ కళ్లలో ఆనందం కోసం హిందువులను జైల్లో వేస్తారా? అని తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి హిందువులంతా ఏకమైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఎవరూ బయట తిరగలేరని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం మొదలైంది. మూటల కోసం తెలంగాణకు రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. ఇజ్రాయెల్-- ఇరాన్ యుద్ధ నేపథ్యంలో దుబాయ్, ఖతార్, బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా దేశాల్లోని ప్రవాస భారతీయులకు శుభవార్త. ఇకపై వారు ఆందోళన చెందనక్కర్లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. వారంతా స్వదేశానికి తిరిగి రావడానికి కేంద్రం చేసిన ప్రయత్నాలు ఫలించాయని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లోని ప్రవాస భారతీయులు రోడ్డు మార్గం ద్వారా ఒమన్‌లోకి ప్రవేశించి అక్కడి నుంచి భారత్‌కు వచ్చేందుకు వెసులుబాటు కలి?పంచినట్టు తెలిపారు.

## జేత్వాన్ బుద్ధ విహార్ లో సత్యాగ్రహ దివస్



**వాంకిడి మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో సోమవారం అంబేద్కర్ సంఘం , భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో అంబేద్కర్ రామ్ మందీర్ దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 1930 మార్చి 2న మహారాష్ట్ర లోని నాసిక్ పట్టణంలో గల రామ మందిరంలో దళితులకు ప్రవేశాన్ని నిషేదించడంతో నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేలాది మంది అనుచరులతో కలిసి సత్యాగ్రహానికి పూనుకున్నారని, అనంతరం రామ మందిరం ప్రవేశాన్ని అనుమతించడం జరిగినది. దీంతో ఈ రోజును భారతదేశంలోని నలు మూళ్లల్లో సత్యగ్రహ దివస్ గా జరుపుకోవటం ఆనవాయతీ అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, బి ఎస్ ఐ జిల్లా ఆర్గనైజర్ రోషన్ ఉప్రే,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రామ్టెంకి ప్రతాప్, నాయకులు ప్రకాష్ ఉప్రె,ప్రసాద్,నూతన్, దుర్గం స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ తిరుమలేష్



**రాజపేట మార్చి 2. (అఖండభూమి న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు పాటించే ఒక్కపొద్దు విడుపు (రోజా) సందర్భంగా ముస్లిం సోదరులకు అందించే అల్పాహారం కార్యక్రమం సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాజపేట మండల అధ్యక్షులు, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సట్టు తిరుమలేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం సోదరులు ఐక్యమత్యంతో, ప్రేమానురాగాలు మరింత బలపడేందుకు, స్నేహం పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడతాయని ఆశ భావం వ్యక్తం చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ ఆలీ, ఖాసిం, అక్బర్, అజహర్, జహంగీర్, బంధువుల ఉపసర్పంచ్ ఆబీద్, నజీర్, సలీం, ఆజాద్, వహీద్, గుడు సాహెబ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 2. (అఖండభూమి న్యూస్):** పచ్చిమాసియా దేశాలలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులలో ఆయా దేశాలలో ఉన్న తెలుగు ప్రజలంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, క్షేమంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ వాతావరణం పలు దేశాల విమానాశ్రయాలను మూసివేసిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇరాన్, దుబాయ్ తదితర దేశాలలో చెప్పుకున్న తెలుగు వారు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల దౌత్య కార్యాలయాల మార్గదర్శకాలను పాటించాలని కోరారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని చెప్పారు. అత్యవసర పరిస్థితులలో ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకొని, ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న భారతీయుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారతీయుల రక్షణ, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను, పరిస్థితులను దౌత్య కార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, భారతదేశానికి తరలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ని కోరారు.

## బొత్స ను పరామశించిన క్యామ



**ఆలేరు మార్చి 2.(అఖండభూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రతిపక్ష నాయకులు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై, తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ సోమవారం నాడు బొత్స నివాసానికి వెళ్లి, మర్యాదపూర్వకంగా కలిసి, పరామర్శించారు.....

## కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం ఉత్సవంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్



**తిరుమలగిరి మార్చి 2. (అఖండభూమి న్యూస్):** సూర్యపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగా విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు సోమవారం నాడు మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు వారికి పుష్పగుచ్చం అందించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, తిరుమణి యాదగిరి, చేసింది కవిత, చిలుక వెన్నెల, కన్ని బోయిన మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బంధక రైతుల ఇబ్బందులు

రైతాంగానికి అవసరమైన యూరియాను అందించాలి....




**యాదగిరిగుట్ట మార్చి 2. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుత యాసంగి సీజన్ ప్రారంభంలోనే యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని పలువురు రైతులు అన్నారు. తీవ్ర ఇబ్బందులతో స్పందిస్తున్న పంటలకు యూరియా వేసే సమయంలో సరైన సరఫరా లేక, వినియోగం అధికంగా ఉండడంతో రైతులు యూరియా విక్రయ కేంద్రాల ముందు పడి కాపులకు కావలసిన పరిస్థితి ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కంపాస్ యాప్ ద్వారా రైతులకు తీరని ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు....

## రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 2. (అఖండభూమి న్యూస్):** ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి సోమవారం నాడు హైదరాబాదులోని శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తో కలిసి వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లాల అధ్యక్ష సమావేశంలో పాల్గొని, టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలోనూ పాల్గొననున్నారు.

## శ్రామిక మహిళల ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే విబిజి రాంజీ చట్టాన్నికి వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవాన్ని జరుపుకుందాం

పి ఓ డబ్లు పిలుపు..



**ఆలేరు మార్చి 2. (అఖండభూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో శ్రామిక మహిళల ఉపాధి అవకాశాలను దెబ్బతీయడానికి కారణమయ్యే విబీ జి రాంజీ చట్టాన్ని తీసుకువస్తున్న మోడీ ప్రభుత్వం తీరు వ్యతిరేకంగా మార్చి 1 నుండి 8 వరకు పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా శ్రేణులు సిద్ధం కావాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా ముద్రించిన గోడప్రతులను ఆమె నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గం మహిళల ఉపాధిని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. మహిళలపై పని భారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు పెంచుతూ, కార్పొరేటు సంస్థలకు ఊడిగం చేసే విధానాలను అవలంబిస్తుందని ధ్వజమెత్తారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహిళా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, రోజులు పెంచి, బడ్జెట్లో కోతలు విధిస్తూ, రాష్ట్రాలపై ఆర్థిక భారాలను పెంచి, క్రమక్రమంగా ఆ పథకాన్ని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. 26 లక్షల కోట్ల ఉపాధి జాబ్ హోల్డర్లకు నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు తీరని నష్టం కలిగిస్తున్నాయని ఆ విధంగా వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, ఉపాధి కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకంలో అత్యధికంగా పని దొరికేది మహిళలు, దళిత, ఆదివాసి, గిరిజనులకు మాత్రమేనని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం వలన ఆ ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి, అశేష కార్మిక వర్గంతో పాటు శ్రామిక మహిళ కార్మిక వర్గం హక్కులను కోల్పోయేందుకు కారణం అవుతున్నారని అన్నారు. అదనపు పని గంటలను మహిళా కార్మికుల సైతం భరించాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చి 1 నుండి 8 వరకు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమాలకు సన్నతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు సుగుణ, జిల్లా నాయకురాలు మందనపల్లి ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, గడ్డం పద్మ, తమ్మడి మాధవి, ఇక్కిరి మాధవి, కొమ్మిడి లత, తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఇంటి స్థలం ,డబల్ బెడ్ రూమ్ ఇల్లు,పెన్షన్ ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకోవాలి

– తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు

**భద్రాచలం, మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తహసీల్దార్ కి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించి అనేక రకాలుగా ఇబ్బందులు పడి నష్టపోయిన తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని,ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణం,పెన్షన్ వంటి హామీలను నెరవేర్చాలని భద్రాచలం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.అనంతరం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి పుల్లారావు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక మంది ఉద్యమకారులు పోరాటాలు చేసి తమ విలువైన సమయాన్ని స్వరాష్ట్రం కోసం దారబోశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇంటి నిర్మాణం పెన్షన్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఉద్యమకారుల జీవితల్లో వెలుగునిస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు.ఉద్యోగస్తులుగా భద్రాచలం తహసీల్దార్ కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమంచిన ఉద్యమకారులుగా ఉద్యమకారుల బాధలు ఇబ్బందులు తమకు తెలుసునని,కావున తహసీల్దార్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు అలవాల రాజా మాదిగ,దాసరి శేఖర్,చాట్ల రవికుమార్, దాసరి సాంబ,కృష్ణ, కొమ్మ గిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ప్రజావాణి కి 113 దరఖాస్తులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 02 (అఖండ భూమి న్యూస్);** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి ఫిర్యాదు దరఖాస్తు లు స్వీకరించారు. ఈ ప్రజావాణిలో 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

## సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షులు గా కొబ్రాగడే భూపతి ఎన్నిక.



**చింతల మానేపల్లి మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలానికి సమాచార హక్కు చట్టం ఆర్ టీ ఐ 2005 మండల అధ్యక్షుడిగా కోబ్రగాడే భూపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు భూపతిని అభినందించారు. అధ్యక్ష పదవిని స్వీకరించిన అనంతరం కోబ్రగాడే భూపతి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకురావడం, ప్రజల సమస్యలకు న్యాయం జరిగేలా కృషి చేయడం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ప్రజలకు అవసరమైన సమాచారం సులభంగా అందేలా చర్యలు తీసుకుంటామని, అవినీతి నిరోధానికి ఆర్టీఐ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్టీఐ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు



**అర్వపల్లి మార్చి 2. (అఖండభూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా అర్వపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన లింగంపల్లి సైదులు ఆధ్వర్యంలో పలువురు యువకులు సోమవారం నాడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ్ శ్రీను, అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ రావు, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు, నాయకులు భైరబోయిన మహారాజ్, వార్డు సభ్యులు సాయిని వీరస్వామి, నోముల కార్తిక్, మామిడి మల్లేష్, మేడి సంపత్, అంకిరెడ్డి ప్రవీణ్, మాతంగి రేణుక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, నాయకులు నోముల పుల్లయ్య, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు....

## తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన....



**హైదరాబాద్ మార్చి 2. (అఖండభూమి న్యూస్):** పచ్చిమాసియా దేశాలలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులలో ఆయా దేశాలలో ఉన్న తెలుగు ప్రజలంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, క్షేమంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ వాతావరణం పలు దేశాల విమానాశ్రయాలను మూసివేసిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇరాన్, దుబాయ్ తదితర దేశాలలో చెప్పుకున్న తెలుగు వారు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల దౌత్య కార్యాలయాల మార్గదర్శకాలను పాటించాలని కోరారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని చెప్పారు. అత్యవసర పరిస్థితులలో ఎప్పటికప్పుడు కేంద్రంతో సమన్వయం చేసుకొని, ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న భారతీయుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారతీయుల రక్షణ, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను, పరిస్థితులను దౌత్య కార్యాలయాల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, భారతదేశానికి తరలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ ని కోరారు.

## రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 02 (అఖండ భూమి న్యూస్);** వికారాబాద్ జిల్లా అనంతగిరిలో డిసిసి అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి టిపిసిసి పీఏసీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 02 (అఖండ భూమి న్యూస్);** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకంగా సోమవారం నిరాహార దీక్ష చేస్తున్న ఉద్యోగులకు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వారికి మద్దతు తెలిపారు. ఉద్యోగులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మండిపడుతూ వారికి మద్దతు ప్రకటించారు.

## పరశురాం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**ఆలేరు మార్చి 2. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన సుక్క పరశురాం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టగుమ్మల సాగర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు అన్నారు. పరశురాం మరణించిన విషయం తెలుసుకున్నవారు హుటాహుటిన పార్టీ నాయకులతో కలిసి, పరుశురాం నివాసం వెళ్లి, ఆయన భార్గవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పరుశురాం స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలు అయినప్పటికీ నిరంతరం వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేవారు అని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయంలో ఆయన కీలక భూమిక పోషించారని కొనియాడారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, వార్డుకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుక్క రామస్వామి, కాసుల భాస్కర్, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలి

సిఐటియు డిమాండ్....



**బూర్గంపాడు మార్చి 2. (అఖండభూమి న్యూస్):** తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భవన నిర్మాణ, ఇతర అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కనీస వేతన చట్టం రూపొందించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని సిఐటియు మండల కన్వీనర్ పాండవ రామనాథం అన్నారు. సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ, ఇతర అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు తమ కుటుంబాల జీవనోపాధి కోసం ఈ వృత్తిలో కొనసాగుతున్నారని చెప్పారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. పాలక ప్రభుత్వాల నిర్ణయం వలన కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు నుండి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన అనేక సౌకర్యాలు ప్రస్తుత నూతన లేబర్ కోడ్ల వలన కార్మికులకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే 10 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వివాహమైతే 50 వేలు, ప్రసవిస్తే 50 వేల రూపాయలు సంక్షేమ బోర్డు నుండి చెల్లించాల్సిన నిధులను దారి మళ్లించే కుట్రలను తిప్పికొట్టాలని ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** బాన్సువాడలో ఇటీవల జరిగిన సంఘటనలో అక్రమంగా కేసులకు గురై జైలు పాలైన అమాయకుల కుటుంబ సభ్యులను లికేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ కుమార్ కామారెడ్డిలో స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. "మీకు మేము ఉన్నాం... ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలి" అంటూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లు మీరు కూలిస్తే. అదే ప్రాంతంలోని పెద్దల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చి వేస్తాం శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఒవైసీ అక్రమంగా నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చడానికి పరీక్షలు అడ్డు వస్తే.... ఖమ్మంలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల భవిష్యత్తు గుర్తుకురాలేదా? పేదలకు ఒక న్యాయం... ఒవైసీ కాలేజీకి మరో న్యాయమా? ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే బాన్సువాడలో హిందువులను జైల్లో వేస్తారా? హిందూ దేవాలయాలపై దాడులు చేస్తూ అమాయకులను వేధిస్తున్నారా? హిందువులారా... ఇంకెన్నాళ్లు కాంగ్రెస్, మజ్లిస్ అరాచకాలను భరిద్దాం? హిందువులంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం రండి బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగానితనంగా భావిస్తే గుణపాఠం తప్పదు రాహుల్ గాంధీ... శిక్షణా తరగతులకు కాదు...బాధిత ప్రాంతాల్లో పర్యటించండి రాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చేది మూటల కోసమే మూసీ పరిధిలో పేదల ఇండ్లను కూల్చి పెద్దలతో బేరాలాడుతున్నారు గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గం గాంధీ ఆత్మ క్షోభిస్తోంది గుజరాత్ లో సర్దార్ పటేల్ విగ్రహం నిర్మించి మోదీ ప్రభుత్వం ప్రజల మనసులను దోచుకుంది రాష్ట్రంలో గాంధీ విగ్రహం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఉసురు తీస్తోంది అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల ఏ దేశంతో యుద్ధం వస్తుందో రాహుల్ సమాధానం చెప్పాలి కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం మొదలైన సంగతి రాహుల్ గుర్తుంచుకోవాలి కాంగ్రెస్ తో జరిగిన యుద్ధంలో ప్రజలు దేశవ్యాప్తంగా ఆ పార్టీని బొంద పెట్టారు మూడు రాష్ట్రాలకే కాంగ్రెస్ ను పరిమితం చేశారు బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు బయట కూడా తిరగలేరు కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బాన్సువాడ బాధిత కుటుంబాలను పరామర్శించిన బండి సంజయ్ "మీరు బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లను కూల్చాలనుకుంటే... అదే ప్లేస్ లో కట్టిన పెద్దల ఇండ్లను, కాంగ్రెస్ నేతల ఇండ్లను కూల్చేసేందుకు బీజేపీ కార్యకర్తలు బుల్డోజర్లతో వస్తారు. తాడోపేడో తేల్చుకుంటారు. ఒకవేళ శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. "పరీక్షలున్నాయనే సాకుతో చెరువును ఆక్రమించి ఒవైసీ కుటుంబం నిర్మించిన ఫాతిమా కాలేజీని టచ్ కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం... ఖమ్మంలో ఇండ్లను నిర్మించుకుని బతుకుతున్న కుటుంబాల్లో టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు బతిమిలాడినా వినకుండా వాటిని ఎందుకు కూల్చివేశారు? ఫాతిమా కాలేజీకి ఒక న్యాయం? పేదలకు మరో న్యాయమా?" అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా హిందువులపై, హిందూ దేవాలయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయిస్తూ అరాచకాలకు పాల్పడుతోందన్నారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు చేస్తోందన్నారు. "హిందువులారా...ఇంకెన్నాళ్లు కాంగ్రెస్ అరాచకాలను భరిద్దాం? ఇంకెన్నాళ్లు బిచ్చపు బతుకులు బతుకుదాం. రాజకీయాలను, పార్టీలను పక్కనపెట్టి కాషాయ జెండా పట్టి ఏకమై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కండి"అని పిలుపునిచ్చారు. తాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయినప్పటికీ ఒక హిందువుగా మాట్లాడుతున్నానని చెప్పారు.

**మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.**

**ఏమన్నారంటే....**

ఇయాళ రాహుల్ గాంధీ శిక్షణా తరగతుల పేరుతో హైదరాబాద్ కు వచ్చారు. వాస్తవానికి అదే శిక్షణా తరగతుల వేదికపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "రాహుల్ గాంధీకి రూ.వెయ్యి కోట్లు వసూలు చేసి ఇస్తాం"అని అన్నారు. రాహుల్ గాంధీ ఇక్కడికి వచ్చి ఆ మూటల కోసమా? లేక శిక్షణా తరగతుల కోసమా? స్పష్టం చేయాలి. రాహుల్ గాంధీని కోరుతున్నా... హైదరాబాద్ కు వచ్చారు కాబట్టి దయచేసి మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న ప్రాంతాలకు వెళ్లాలని కోరుతున్నా. అట్లాగే ఖమ్మంలో భూదాన్ భూముల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిన ప్రాంతానికి వెళ్లాలని కోరుతున్నా. అట్లాగే హిందూ దేవాలయాలపై దాడులు జరిగిన బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి, సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయాలను సందర్శించాలని కోరుతున్నా. అట్లాగే బాన్సువాడలో అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో వేసిన బాధిత కుటుంబాలను పరామర్శించాలని కోరుతున్నా. అమాయకులైన శ్రీనివాస్ లాంటి వాళ్లను దాడులతో సంబంధం లేకుండా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. తెలంగాణలో విద్యాశాఖకు, హోంశాఖకు మంత్రే లేరు. ముఖ్యమంత్రే తన వద్ద పెట్టుకున్నారు. మరి వాస్తవ సమాచారం అందుతుందా? లేదా? మజ్లిస్ పార్టీ మెప్పు పొందడానికి, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామనే అహంకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒవైసీకి తొత్తుగా మారారు. హైదరాబాద్ లో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని సర్వేలు తేల్చడంతో జీహెచ్ఎంసీ ఎన్నికలను వాయిదా వేశారు. బాన్సువాడలో జరిగిందేమిటి? ఎవరు ఎవరి ప్లేస్ లోకి వచ్చి దాడులు చేశారనే విషయంపై వాస్తవ సమాచారం తెలుసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి... ఒవైసీ కళ్లల్లో ఆనందం చూడటానికి హిందువులపై అనేక అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా అరెస్ట్ చేసి జైల్లో వేయడం దుర్మార్గం. చాలా మంది కూలీనాలీ చేసుకునే యువకులు పోలీసుల వేధింపులకు తాళలేక ఇళ్లను వదిలి పారిపోయారు. ఆరోగ్యం బాగాలేకపోయినా, మాటలు వినబడకపోయినా వీడియోలో కన్పించారనే ఒకే ఒక్క కారణంతో అమాయకుడైన శ్రీనివాస్ ను అన్యాయంగా పట్టుకుపోయి జైల్లో వేయడం సిగ్గు చేటు. హిందూ సమాజానికి విజఘ్నప్తి చేస్తున్నా. మీరంతా జాగ్రుతం కావాల్సిన సమయం ఆసన్నమైంది.





హిందువులంతా రోడ్లపైకి వచ్చి కాంగ్రెస్, ఎంఐఎంలకు బుద్ధి చెబుదామా? లేక వాళ్ల ముందు బిచ్చపు బతుకులు బతుకుదామా? ఆలోచించండి. బొట్టు పెట్టుకుని దేవుడిని మొక్కేవాడు మాత్రమే హిందువు కాదు. ఏ దేవుడి కరుణా కటాక్షాలతో బతుకుతున్నామో... అదే దేవుడి ఆలయాలపై, విగ్రహాలపై దాడులు చేస్తున్నా స్పందించకపోవడం, అడ్డుకోని వాళ్లు హిందువులు ఎట్లా అవుతారు? పెద్దమ్మ గుడిపై దాడులు చేస్తే అడ్డుకుంటే లాఠీఛార్జ్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. బాన్సువాడలో అమాయకులను అరెస్ట్ చేసి జైల్లో వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అనేక దేవాలయాలను ధ్వంసం చేశారు. ఇంత ఘోరమా? ఇంత అరాచకమా? అయినా ఇంకెంత కాలం భరిద్దాం? నేను ఇతర మతాల జోలికి వెళ్లను. హిందువుగా మాట్లాడుతున్నా. హిందువులపైన, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల గురించి మాట్లాడుతున్నా. నేను హోంశాఖ సహాయ మంత్రినైనా సరే... హిందువుగానే మాట్లాడుతున్నా. కాంగ్రెస్ ప్రభుత్వ హిందూ వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. రాజకీయాలకు అతీతంగా కాషాయ జెండాను పట్టుకుని ఐక్యంగా హిందూ వ్యతిరేక విధానాలపై పోరాడదాం రండి. లేనిపక్షంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతాం. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపట్ల దారుణంగా వ్యవహరిస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలందరికీ 4 కోట్లు ఇండ్లు కట్టి పోటీపడుతుంటే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం పేదల ఇండ్లను కూల్చడంలో పోటీ పడుతోంది. బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో పేదల ఇండ్లను కూలుస్తూ... పెద్దల ఇండ్లు కట్టినా వాళ్లతో బేరసారాలకు దిగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ చేస్తున్నా... బఫర్ జోన్లో, ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్న ఎంత మంది పేదల ఇండ్లు కూల్చారు? ఎంత మంది పెద్దల, రాజకీయ పార్టీ నేతల ఇండ్లను కూల్చారో చెప్పండి. మూసీ పరిధిలో రూ.5 వేల కోట్లతో గాంధీ విగ్రహం పెడతామని చెబుతూ... పేదల ఇండ్లను కూలుస్తుంటే ఆ మహాత్మాగాంధీ ఆత్మ ఘోషిస్తోంది. మోదీ ప్రభుత్వం గుజరాత్ లో అతి భారీస్థాయిలో సర్దార్ పటేల్ విగ్రహాన్ని కట్టి ప్రపంచ ప్రజల మనసును దోచుకుంటే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం గాంధీ విగ్రహం పేరుతో పేదల ఉసురు తీసుకుంటోంది. ఖమ్మంలో పేదలు నిర్మించుకున్న వందల కుటుంబాలను అన్యాయంగా కూల్చేశారు. ఆ ఇండ్లలో టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థులపై కూడా కనికరం చూపకుండా దుర్మార్గంగా ఇండ్లను కూల్చివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైదరాబాద్ లోని ఒవైసీ అక్రమంగా నిర్మించిన ఫాతిమా కాలేజీని కూల్చేయాలని మేం డిమాండ్ చేస్తే... ఆ విద్యార్థులకు పరీక్షలున్నాయి. వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుందని సాకులు చెప్పి ఆపారు. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ద్రుష్టిలో ఫాతిమా కాలేజీ విద్యార్థులకు మాత్రమే భవిష్యత్తు ఉందా? ఖమ్మంతోపాటు ఇతర ప్రాంతాల్లోని పేద పిల్లలకు భవిష్యత్తు లేదా? ఇష్టానుసారం కూల్చేస్తారా? పేదల ఇండ్లను కూలుస్తూ...పెద్దలిచ్చే పైసలతో జల్సాలు చేయడమే కాంగ్రెస్ నేతల పనా? రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందా? పేదలు రాత్రి పూట పడుకుంటే బుల్డోజర్లు కన్పిస్తున్నాయి. ఎప్పుడు ఇల్లు కూలుస్తారోననే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. నేను ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా... మీరు బఫర్ జోన్లు, ఎఫ్ టీఎల్ పేరుతో ఇకపై పేదల ఇండ్లను కూల్చాలనుకుంటే... అదే ప్లేస్ లో కట్టిన పెద్దల ఇండ్లను, కాంగ్రెస్ నేతల ఇండ్లను కూల్చేసేందుకు బుల్డోజర్లతో వస్తాం. తాడోపేడో తేల్చుకుంటాం. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్ర ప్రజలంతా ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతుంటే... ఆ హామీలను గాలికొదిలేసి ఏఐసీసీ పెద్దలకు మూటలు అప్పగించడంపైనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్రుష్టి పెట్టింది. ప్రజల ద్రుష్టిని దారి మళ్లించేందుకు కేసీఆర్ కుటుంబంపై విచారణ, పేదల ఇండ్ల కూల్చివేత పేరుతో డ్రామాలాడుతున్నారు. 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే... కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడులు పేరుతో భయభ్రంతులకు గురి చేయాలనుకుంటోంది. బీజేపీ కార్యకర్తల ఓపికను చేతగాని తనంగా భావిస్తే కాంగ్రెస్ కే నష్టం. కామారెడ్డిలో బీజేపీ కార్యకర్తలు ఏ విధంగా గుణపాఠం చెప్పారో రాష్ట్ర ప్రభుత్వానికి అంతకు మించి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. కేంద్రంతోపాటు 20 రాష్ట్రాల్లో మేం అధికారంలో ఉన్నాం. మేం తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఇండ్ల నుండి బయటకు కూడా రాలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ అరాచకాలను ఎదుర్కొని ఎందాకైనా పోరాడేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉన్నారు. అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకుంటే ఏ దేశంతో యుద్ధం భారత్ కు యుద్ధం వస్తుందో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. పిచ్చి కూతలు కూస్తున్న రాహుల్ గాంధీ.... కాంగ్రెస్ తోనే ప్రజలు యుద్ధం చేస్తున్న విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్ ను దేశవ్యాప్తంగా బొంద పెట్టారు. మూడు రాష్ట్రాలకే పరిమితం చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కరీంనగర్ లోనూ కాంగ్రెస్ ను ఖతం చేసి మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకుందని తెలుసుకుని మాట్లాడాలన్నారు.

# కళాకారులు పోరాటాలకు సిద్ధం కావాలి

*ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ పిలుపు....*

**భువనగిరి మార్చి 2. (అఖండభూమి న్యూస్):** అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ధ కురుమిద్ద శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి బోధన్ జిల్లాలోని కళాకారుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నాయకులతో కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ జయంతికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళాకారులు అనేక సంవత్సరాలుగా ఎలాంటి గుర్తింపు లేకుండా, సరైన పారితోషికం లేకుండా, సామాజిక భద్రతలు సైతం లేకుండా దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాక్రమాలలో కళాకారులను ఉపయోగించుకుంటూ, వారికి కనీస గౌరవ వేతనం కూడా ఇవ్వకుండా ఇక్కట్లకు పూరి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డు జారీ చేసి, కనీస పారితోషకాన్ని చట్టబద్ధం చేసి, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వడ్డీ భద్రత పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేక సాంస్కృతిక భవనాన్ని నిర్మించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్




రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ లు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాంస్కృతిక రంగానికి ప్రత్యేకంగా ఈ కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించాలని కోరారు. దేవస్థాన బ్రహ్మోత్సవాలలో వృత్తి కళాకారులకు ప్రదర్శన అవకాశం కల్పించాలని అన్నారు. కళాకారులకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలు అందించాలని కోరారు. యువతను సాంస్కృతిక సంఘంలోకి ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కళాకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎండీ ఇమ్రాన్, చిగుళ్ల లింగం, అన్నేమైన వెంకటేష్, ప్రజానాట్యమండలి





జిల్లా అధ్యక్షులు బుషిపాక నరసింహ, ఉపాధ్యక్షులు పిట్టల శంకర్, ఇంజ హేమలత, కట్ల యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి పోతు ప్రవీణ్, సోమ నరసయ్య, మొగుళ్ల శేఖర్ రెడ్డి, మూల పోచయ్య, కళాకారులు మనోహర, జామ శ్రీనివాస్, రాజప్ప, రేణుక, నవనీత, కృష్ణమ్మ, నవనిత, వసంత, కవిత, ఏలేంద్ర, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండలంలో జెడ్పీటిసి రాజకీయం కదలిక

## ప్రపోజల్‌లో పట్లోళ్ల రమేశ్ రెడ్డి పేరు...

## మండల వ్యాప్తంగా చర్చ

**గండీడ్. మార్చ్ 02.( అఖండ భూమి న్యూస్ ) :** గండీడ్ మండల రాజకీయాలు మరోసారి వేడెక్కుతున్నాయి. జెడ్పిటిసి పదవి చుట్టూ సమీకరణాలు మారుతున్న వేళ స్థానిక యువ నాయకుడు పట్లోళ్ల రమేశ్ రెడ్డి పేరు ప్రపోజల్‌లో ఉన్నట్లు ప్రచారం సాగుతుండటంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. అధికారిక ప్రకటన వెలువడకముందే ఆయన పేరు బలంగా వినిపించడం గమనార్హంగా మారింది. మండల కేంద్రం నుంచి కొండల ప్రాంత గ్రామాల వరకు ఈ అంశంపై చర్చ జోరందుకుంది.

**ప్రజల్లో మమేకమైన నాయకత్వం**

గత కొన్నేళ్లుగా గ్రామీణ సమస్యలపై ముందుండి పోరాడుతున్న నాయకుడిగా రమేశ్ రెడ్డి గుర్తింపు పొందారు. తాగునీటి కొరత, దెబ్బతిన్న రహదారులు, అస్థిర విద్యుత్ సరఫరా, సాగునీటి ఇబ్బందులు, పింఛన్ల మంజూరు, సంక్షేమ పథకాల అమలులో ఉన్న



లోపాలపై సంబంధిత అధికారులను పలుమార్లు కలిసి వినతులు సమర్పించినట్లు స్థానికులు చెబుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల వద్ద ఆందోళనలు, వినతిపత్రాల అందజేత వంటి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని అంటున్నారు.

**కొండల ప్రాంత అభివృద్ధే లక్ష్యం**

ప్రత్యేకంగా కొండల ప్రాంత గ్రామాల అభివృద్ధిపై ఆయన దృష్టి సారించినట్లు సమాచారం. రహదారుల విస్తరణ, తాగునీటి పథకాల ఏర్పాటు, సాగునీటి వనరుల పెంపు, పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదలపై పలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన అనుచరులు వెల్లడిస్తున్నారు. "అభివృద్ధి అందరికీ చేరాలి" అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారని చెబుతున్నారు.

**యువత, రైతుల్లో ఆదరణ**

మండలంలోని యువతలో రమేశ్ రెడ్డికి మంచి ఆదరణ ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. క్రీడా పోటీలు, విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు, ఆర్థికంగా బలహీన వర్గాలకు సహాయం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యారని అంటున్నారు. రైతు వర్గాల సమస్యలపై స్పందిస్తూ పంట నష్టాల నివారణ, సాగు సౌకర్యాల కల్పన అంశాలపై అధికారులను సంప్రదించారని చెబుతున్నారు.

**పార్టీ అధిష్ఠానం నిర్ణయమే కీలకం**

అయితే జెడ్పిటిసి అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం తీసుకోనుంది. స్థానికంగా ఆయన పేరుకు మద్దతు పెరుగుతున్నప్పటికీ అధికారిక ప్రకటన వచ్చే వరకు స్పష్టత రానుంది. ఇదిలా ఉండగా ఇతర ఆశావహులు కూడా రంగంలో ఉన్నట్లు సమాచారం. దీంతో సమీకరణాలు ఎలా మారతాయన్నది ఆసక్తిగా మారింది. అధికారిక ప్రకటనకు ముందే పట్లోళ్ల రమేశ్ రెడ్డి పేరు చర్చల్లోకి రావడం గండీడ్ మండల రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎలా మారుతాయో చూడాలి.




# మధ్యప్రాచ్య పరిస్థితులపై అప్రమత్తం

*తెలంగాణ భవన్ లో 24 ఐ7 కంట్రోల్ రూమ్....*

**హైదరాబాద్ మార్చి 2. (అఖండభూమి న్యూస్):** మధ్యప్రాచ్య (పశ్చిమ ఆసియా) దేశాలలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ లో 24 గంటల కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ, సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో పాటు తెలంగాణ భవన్ అధికారులు నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. ఆ ప్రాంతాలలో ఉన్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూమ్ను సంప్రదించవచ్చునని సూచించారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు వందన బరువా 9871999044, సిహెచ్ చక్రవర్తి 9958322143, జహీద్ హుస్సేన్ 9910014749, రక్షిత్ నాయక్ 9643723157 నంబర్లను సంప్రదించవచ్చునని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు జారీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 2 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలోనీ ఎస్సీ రిజర్వేషన్ వార్డు సభ్యురాలు డి. ప్రత్యూషపై జరిగిన బెదిరింపుల, అసభ్య పదజాలం ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కు అధికారిక నోటీసులు జారీ చేస్తూ 15 రోజుల్లో పూర్తి స్థాయి చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఫైల్ నం. ఏపీ సి ఆర్/ఓఎల్/టీజీ/2026/325436 ప్రకారం, ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై వెంటనే విచారణ జరిపి ఎఫ్ ఐ ఆర్ నమోదు జరిగిందా? ఎవరెవరిపై కేసులు నమోదు చేశారు? ఎస్సీ / ఎస్టి (ప్రెవేంటేషన్ ఆఫ్ అట్రాక్టీస్) యాక్ట్ వర్తింపజేశారా? అరెస్టులు జరిగాయా? బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించారా? నష్టపరిహారం చెల్లించారా? అన్న వివరాలను స్పష్టంగా నివేదించాలని ఆదేశించింది. స్పందించకపోతే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్ సివిల్ కోర్ట్ అధికారాలను వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు నోటీసులో స్పష్టం చేసింది. గ్రామస్థాయి ప్రజాప్రతినిధిపై బెదిరింపులు, అసభ్య పదజాలం సామాజిక అవమానాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ నోటీసు ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారాన్ని అత్యంత కఠినంగా తీసుకొని చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామం జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.


Government of India
National Commission for Scheduled Castes
(A Constitutional body set up under Article 338 of the Constitution of India)
(Jurisdiction: Telangana,Andhra Pradesh, Madhya Pradesh & Chhattisgarh)
906,C.G.O.TOWERS,KAVADIGUDA,HYDERABAD-500080
Tele:(040)27534907,29561965 (Fax):040-29561965
Toll Free No. 1800-1800-345
Email:ncsc.ap@nic.in

File No. APCR/OL/TG/2026/325436
Date : 02/03/2026

Notice

To
The District Magistrate ,Kamareddy,Telangana. collector-kmr@telangana.gov.in
The Superintendent of police ,Kamareddy,Telangana. sp@kmr.tspolice.gov.in

Sub: Harassment and Threatening

Sir/Madam,
Whereas a Complaint/information has been received by the National Commission for Scheduled Castes from Shri/Smt Devolla Prathyusha dated: 01/03/2026 as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338 of the Constitution of India.
You are hereby requested to submit action taken report to the undersigned within 15 Days of receipt of this notice either by NCSC Portal/Post/Email (Email : ncsc.ap@nic.in ) or in person in the following format.

| S.No. | Date of Incident/ Thana and Brief details & nature of crime | Name & Address of Victim | Name of all Accused | Details of Action: FIR no & Date and Sections | Details of Action: No. of accused arrested & date | Details of Action: No. & date of Charge sheet Section of final report | Details of Compensation Amount given to Victim & date as per PoA Act and Rules by District Magistrate/Collector |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

Full detailed report to be given in an annexure.
Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Courts conferred on it under Article 338 of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.
Encls: As above.
Yours faithfully
Dr. Gaddam. Sunil Kumar Babu
DIRECTOR
Copy for information :
Devolla Prathyusha,Fardipet village, palvancha Mandal, Kamareddy district ,Machareddy,Kamareddy,Telangana,
Print

# మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు

*జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో కార్యక్రమం*



**మహబూబ్ నగర్, మార్చి 02. అఖండ భూమి న్యూస్ :** మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో, శాసన వ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడంలో విశేష పాత్ర పోషించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తూ, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రజానాయకుడిగా ఆయన నిలిచిపోయారని తెలిపారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత, సామాజిక న్యాయం సాధనలో చూపిన పట్టుదల నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల హక్కులను పరిరక్షిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం దిశగా ఆయన చూపిన మార్గం మార్గదర్శకమని అన్నారు. ఆయన ఆశయాలను అనుసరించడం ద్వారా సేవాభావం, క్రమశిక్షణ, నైతిక విలువలు మరింత బలపడతాయని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణయ్యతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మాజీ స్పీకర్‌కు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది.

# ఇందిరానగర్లో విస్తృతంగా పర్యటించిన కౌన్సిలర్

**భువనగిరి మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల 22వ వార్డులో గల ఇందిరానగర్ లో సోమవారం నాడు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....



అఖండ భూమి
మంగళవారం 03-03-2026

# సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్



**తుర్కపల్లి మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో సోమవారం నాడు నూతనంగా నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బొత్త రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులనుండి 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, వార్డు సభ్యులు గడిపే నరసింహులు, జెల్ల గణేష్, రానబోయిన చందు, మడిశెట్టి మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు జింకల యల్లేష్ యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్, యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల వెంకటేష్ యాదవ్, నాయకులు శాప క్రిష్టయ్య, కుంభం వెంకటేష్, జక్కుల శ్రీశైలం, ఆలేటి శ్రీశైలం, కృష్ణమూర్తి, సిరిగిరి గణేష్, సాగర్ల బిక్షపతి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో 18 రోజులు బ్యాంకులు మూత: RBI ప్రకటన

ఫిబ్రవరి నెలాఖరు సమీపిస్తున్న నేపథ్యంలో, మార్చి నెలలో బ్యాంకుల సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) విడుదల చేసింది




మార్చి 1 నుండి 31 వరకు, వివిధ పండుగలు, ఆదివారాలు, శనివారాల కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు మొత్తం 18 రోజులు మూసి ఉండనున్నాయి. హోలీ, గుడి పడ్వా, ఉగాది, శ్రీరామ నవమి, మహావీర్ జయంతి వంటి పండుగలతో పాటు, ప్రతి ఆదివారం, రెండవ, నాల్గవ శనివారాలు సెలవు దినాలుగా ఉన్నాయి. ఈ సెలవుల కారణంగా పలు నగరాల్లో బ్యాంకులు మూసివేయబడతాయి. కావున, బ్యాంకు పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించింది.

## ఇరాన్‌లోని 131 ప్రాంతాల్లో ఖూ ఇజ్రాయెల్ దాడులు 500 మందికి పైగా మృతి

మధ్యప్రాచ్య ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతున్నాయి. ×త్రీుఖఅ లోని మొత్తం 131 ప్రాంతాలపై ఖఅత్వస ళ్ఫేవం మరియు ×ంత్రీువశ్రీ సంయుక్తంగా వైమానిక దాడులు జరిపినట్లు అంతర్జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ఈ దాడుల్లో సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు మరియు వ్యూహాత్మక కేంద్రాలు లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ దాడుల్లో 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మరికొందరు గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పలు నగరాల్లో భారీ విధ్వంసం చోటుచేసుకున్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. దాడుల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి రక్షణ చర్యలను కట్టుదిట్టం చేసింది. ఈ పరిణామాలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సహా పలు అంతర్జాతీయ సంస్థలు తక్షణమే యుద్ధ విరమణకు పిలుపునిచ్చాయి. పరిస్థితి మరింత విషమించకుండా131 అన్ని పక్షాలు సంయమనం పాటించాలని ప్రపంచ నాయకులు సూచిస్తున్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఈ తాజా ఉద్రిక్తతలు ప్రపంచ రాజకీయాలపై, చమురు మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పరిస్థితి ఎలా మలుపుతీసుకుంటుందో అన్నదానిపై అంతర్జాతీయ సమాజం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

# వాహనదారుడుపై అకారణంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్, యువజన సంఘాలు, బిసి సామాజిక సంఘాల డిమాండ్....





**ఆత్మకూరు ఎం మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఫిబ్రవరి 26న మహబూబాబాద్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ప్రయాణికులపై, అతని మాతృమూర్తి పై దాడి చేసిన కానిస్టేబులను తక్షణమే సస్పెండ్ చేసి, కొత్తపరమైన చర్యలు తీసుకొని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు ఎమ్మార్పీఎస్, బీసీ సామాజిక సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎం పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు ధర్మారపు శ్రీశైలం, రామక్క, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగా, ఆత్మకూర్యం ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతర బోయిన కృష్ణ, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మందుల లింగస్వామి మాదిగ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గట్టు విశాల్, యువజన సంఘాల నాయకులు నార్తీ మల్లికార్జున్, కిరణ్ గౌడ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు సువర్ణావకాశం

మోడల్ స్పోర్ట్స్ / వాటర్ స్పోర్ట్స్ అకాడమీలలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబ్ నగర్. మార్చ్ 2 అఖండ భూమి న్యూస్ :** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలు మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీలలో 2026--27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కోసం మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ క్రీడా పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక శిక్షణ అందించబడుతుంది. గ్రామీణ ప్రాంతాల గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయికి తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ కార్యక్రమం అమలవుతోంది.

### అర్హతలు, వయస్సు పరిమితి

అభ్యర్థులు 2026 ఆగస్టు 31 నాటికి 9 నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ప్రస్తుతం (2025--26 విద్యా సంవత్సరంలో) 4వ తరగతి చదువుతున్న గిరిజన బాలబాలికలు మాత్రమే అర్హులు.

### ఎంపిక విధానం

విద్యార్థుల శారీరక సామర్థ్యాన్ని పరీక్షించే పలు క్రీడా పరీక్షలు నిర్వహించబడతాయి. అందులో ఎత్తు, బరువు కొలతలు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, సార్జెంట్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, షటిల్ రన్, 30 మీటర్ల పరుగుపందెం (ఫ్లయింగ్ స్టార్ట్), ఫ్లెక్సిబిలిటీ పరీక్ష, 800 మీటర్ల పరుగుపందెం వంటి విభాగాలు ఉంటాయి. ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయిలో ఎంపికైన 10 మంది బాలురు, 10 మంది బాలికలను రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపించనున్నారు.


### జిల్లా స్థాయి ఎంపికలు

మార్చి 13న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో (బస్ స్టాండ్ సమీపంలో) ఎంపిక పరీక్షలు నిర్వహించబడతాయి.

### దరఖాస్తు ప్రక్రియ

ఆసక్తి కలిగిన విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతం వారికి వార్షిక ఆదాయం రూ. 1,50,000 లోపు, పట్టణ ప్రాంతం వారికి రూ. 2,00,000 లోపు), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బోనాఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు ప్రతులతో కలిసి మార్చి 12లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, గది నెం. 123, ఐడీఓసీ భవనం, పాలకొండ గ్రామం, మహబూబ్ నగర్ వద్ద దరఖాస్తులు సమర్పించాలి. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...!



**చండూరు మున్సిపాలిటీ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కి చెందిన కొలుగూరి వెంకటేష్ సాగర్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది..కాంగ్రెస్ పార్టీ నాయకులు 1వ వార్డు ఇంచార్జ్ కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్ మృతుని కుటుంబానికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది..కార్యక్రమంలో బూతు ఇంచార్జ్ దోటి శివ బోయపల్లి రోశయ్య మొగదాల దశరథ,వెంకన్న,శేఖర్ కల్లెట్ల వేణు, మారయ్య,బిక్షమయ్య,శ్రీకాంత్, ఆంజనేయులు,చందా రమేష్, మొగుదాల శీను,రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు...!

స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

అబ్బురపరిచిన గాంధీజీ స్వపరిపాలన












**చండూరు మండలం మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు..సోమవారం నాడు గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు లుగా పెద్ద కాన్వాయ్ గా చండూరు మున్సిపాలిటీ వీధుల్లో తిరుగుతూ...ప్రజలను పలకరించడంతో నిజంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు చండూరుకు వచ్చారా అన్నట్లుగా ప్రజలందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది..స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు..ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా సాయి విగ్నేష్, డిప్యూటీ సీఎం గా కె. చందు,మంత్రిగా బి సాయిరాం, హర్షవర్ధన్, ప్రతిపక్ష నాయకులుగా కె.సాయిరాం, వై ఈశ్వర్, కె ప్రదీప్, జే. శివప్రసాద్, కలెక్టర్‌గా ఏ శిరీష, జాయింట్ కలెక్టర్‌గా ఆర్ వర్షిత, ఆర్డీఓ గా కావ్య, డీఈవోగా బి. జయశ్రీ, ఎండి జోహా, కరస్పాండెంటుగా కె. దివ్య , హెచ్ఎం గా జి. యమునా జి. భార్గవి , తమ తమ పాత్రలను పోషించారు,ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు

ఆన్‌లైన్ ద్వారా మండల అధికారులతో సమీక్ష --

148 దరఖాస్తుల స్వీకరణ













**మహబూబ్ నగర్. మార్చ్ 2. అఖండ భూమి న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి, సమస్యలను సావధానంగా విన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో తక్షణమే చర్చించి పరిష్కార మార్గాలను సూచించారు. మండల తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో ఆన్‌లైన్ ద్వారా మాట్లాడి ఆయా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే మండల ప్రజావాణి కార్యక్రమాలకు తహశీల్దార్లు, అభివృద్ధి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మిడ్జిల్ మండలానికి చెందిన పాఠశాల స్థల ఆక్రమణ, వృద్ధాప్య పెన్షన్ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబ సభ్యుల నిర్లక్ష్యానికి గురైన వృద్ధుల ఫిర్యాదులపై ఆర్డీఓ స్థాయిలో విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సర్వే, రెవెన్యూ, గృహ నిర్మాణం, వృద్ధాప్య పెన్షన్లు, పురపాలక, పంచాయతీ మరియు ఇతర శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై మొత్తం 148 దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఇంచార్జి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి, జిల్లా ప్రజావాణి కార్యక్రమాల్లో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో కేటాయించిన గురుకులాలు, వసతి గృహాలను ఫిబ్రవరి నెలకు సంబంధించి పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్‌పి ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట రెడ్డి, గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి నర్సింహులు, ఆర్డీఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను జిల్లా కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ, ఆర్డీఓ నవీన్, జడ్‌పి ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట రెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ, జిల్లా సాధారణ ఆసుపత్రి సూపరింటెంట్ డా. రంగా అజ్మీరా, బిసి సంక్షేమ శాఖ అధికారి ఇందిర, మత్స్య శాఖ అధికారి రాధా రోహిణి, ప్రధాన జిల్లా బ్యాంకు అధికారి చంద్రశేఖర్ తదితరులు కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేసినట్లు అధికారులు తెలిపారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలు

ఆదరించి ఆశ్రమంలో చేర్పించిన కలెక్టర్....







**ఆలేరు మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ జయంతి సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కన్న కొడుకులు నిర్లక్ష్యంతో తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ అనురాగం జయంతి దృష్టికి వృద్ధ దంపతులు తీసుకువెళ్లి, మొరపెట్టుకున్నారు. మానవతా హృదయంతో చలించి పోయిన ఆయన వృద్ధ దంపతులను ఆదరించి, వయోవృద్ధుల ఆశ్రమంలో చేర్పించారు. పూర్తి వివరాలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన ధర్మ సోమిరెడ్డి రమణమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిని సమభాగాలలో పంచుకొని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడంతో గత సంవత్సరం డిసెంబర్ నెలలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు ఫిర్యాదు చేశారు. మరుసటి రోజే భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి గ్రామానికి వెళ్లి, విచారణ చేపట్టారు. వృద్ధ దంపతుల కుమారులైన ధర్మ వెంకట నరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డిలకు పలుమార్లు ఆర్డీవో కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం భువనగిరి ఆర్డీవో సీనియర్ సివిల్ యాక్ట్ 2007 ప్రకారం సబ్ డివిజనల్ ట్రిబ్యునల్, వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్, రాజస్వ మండలాధికారి భువనగిరి గారి ఉత్తర్వులు 2647/2025 తేదీ 27 జనవరి 2026 నాడు జడ్జిమెంట్ ఆర్డర్ పంపించారు. అయినప్పటికీ కుమార్లలో మార్పు రాకపోవడంతో పాటు ఆర్డిఓ ఆదేశాలను ధిక్కరించారు. దిక్కుతోచని గలిలి దంపతులు అప్పిలేటు అధికారి అయిన జిల్లా కలెక్టర్ ను సోమవారం నాడు ప్రజావాణిలో కలిసి మొరపెట్టుకున్నారు. మాకు ఎవరూ లేరు, మాకు మీరే దిక్కు, మమ్మల్ని అనాథాశ్రమంలో చేర్పించండి అంటూ ప్రాధాయపడ్డారు. చలించిన జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి ఆ వృద్ధ దంపతులకు అండగా నిలిచారు. చౌటుప్పల్ మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో గల వయోవృద్ధుల ఆశ్రమంలో చేర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసే కొడుకులకు ఈ సంఘటన కనువిప్పు కావాలని పలువురు అంటున్నారు....

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కౌన్సిలర్ జాలిగం



**భువనగిరి మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు లోగల ఇందిరానగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం నాడు మున్సిపల్ కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే ఆహారం నాణ్యతలో రాజీ పడొద్దని ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బాలామృతం, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మరిన్ని నిధులు పెంచి, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సల్ల కిషోర్, బుషపాక బిక్షపతి, కోళ్ల ప్రవీణ్, బట్టు ఉమా మహేశ్వర్, జాలిగం శివ, బర్రె వరుణ్, బుషపాక సంతోష్, దినేష్, కోళ్ల సాయి, బండెల ప్రసన్న, పవన్, తదితరులు పాల్గొన్నారు.....

# కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**రాజపేట మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని నెమిలే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని సోమవారంనాడు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జీట్ట సిద్దులు, ఉపాధ్యక్షులు రాపోల్ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి పోచంగల సుధాకర్, కోశాధికారి గడ్డం కృష్ణ, సోషల్ మీడియా కార్యవర్గం వేముల జమాల్, పిడిశెట్టి మహేందర్, కొలిపాక బాలయ్య, కుమ్మరి బాలలింగం, భాషమైన లోకేష్, వానరాశి మహేందర్, గురుకుల బిక్షపతి, బోయిని తిరుపతి, ఎండి జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 03-03-2026

# ప్రజావాణిలో గండీడ్ గర్జన




**రెండు మండలాల్లో అక్రమ ఇసుక, మట్టి రవాణాపై ఆగ్రహావేశం**

**సర్పంచుల వేధింపులు ఆపాలని కలెక్టర్‌ను కలిసిన ఉమ్మడి గండీడ్ పార్టీ నాయకులు**

**మహబూబ్‌నగర్, మార్చి 2. అఖండ భూమి న్యూస్ :** జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా రోజురోజుకూ పెరుగుతున్నా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఉమ్మడి గండీడ్ పార్టీ నాయకులు మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే ప్రత్యేక దళాలతో దాడులు నిర్వహించి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు.

**వాగుల నుంచి రాత్రింబగళ్లు తరలింపు**

పార్టీ నాయకుల వివరాల ప్రకారం మహమ్మదాబాద్ మండలంలోని అన్నారెడ్డిపల్లి తండా, ధర్మాపూర్ గ్రామాల పరిసర వాగుల నుంచి భారీ యంత్రాలతో ఇసుకను తవ్వి టిప్పర్లు, భారత్ బెంజ్ లారీలు, ట్రాక్టర్ల ద్వారా నిరంతరం తరలిస్తున్నారని ఆరోపించారు. ఇదే పరిస్థితి గండీడ్ మండలంలోని పగిడ్యాల్, రంగారెడ్డిపల్లి వాగుల వద్దనూ కొనసాగుతోందన్నారు. రాత్రి--పగలు తేడా లేకుండా వందల టన్నుల ఇసుకను పక్క ప్రాంతాలైన కోస్గి, కొడంగల్, వికారాబాద్ ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిపారు. ఇసుకతో పాటు మట్టిని కూడా అక్రమంగా తీసుకెళ్తున్నారని, దీనివల్ల వాగుల తీరాలు దెబ్బతిని భూగర్భ జలాలపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు పలుమార్లు అడ్డుకునేందుకు ప్రయత్నించినా అక్రమ రవాణాదారులు బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు.

**ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం**

రెవెన్యూ, పోలీసు, గనుల శాఖ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా సరైన చర్యలు తీసుకోవడం లేదని పార్టీ నాయకులు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ రవాణా మాఫియాలు రెచ్చిపోతున్నాయని విమర్శించారు. సంబంధిత అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

**సర్పంచులపై వేధింపుల ఆరోపణ**

ఇదిలా ఉండగా గతంలో భారత రాష్ట్ర సమితి తరఫున గెలిచిన సర్పంచులను లక్ష్యంగా చేసుకుని మండల అధికారులు వేధిస్తున్నారని ఆరోపించారు. గ్రామాభివృద్ధి నిధులతో నిర్మించాల్సిన ద్వాక్రా భవనాల నిర్మాణంలో అనవసర అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. వెన్నాచెడ్, జంగంరెడ్డిపల్లి, కొండాపూర్ గ్రామాల్లో భవనాలు నిర్మించకుండా కేసులు పెట్టి భయపెడుతున్నారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కించపరుస్తున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**కఠిన చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్**

వినతిపత్రం స్వీకరించిన కలెక్టర్ అక్రమ ఇసుక, మట్టి రవాణాపై సమగ్ర నివేదిక కోరుతూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధి పనుల విషయంలో ఎవరూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పెంట్యా నాయక్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, సర్పంచులు నవనీత, చెన్నయ్య, అనసూయమ్మ, బాలమ్మ, నాయకులు రమేష్ రెడ్డి, సంజీవ్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ హన్మంతు, మాజీ చైర్మన్ పెంటయ్య, యువ నాయకులు శ్రీహరి, గధిర్యాల్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్ల ఎదురుచూపులు

**బ్యాడ్ లక్కుకు బ్రాండ్ అంబాసిడర్....**




**హైదరాబాద్ మార్చి 2. (అఖండభూమి న్యూస్):** టి20 వరల్డ్ కప్ సెమీఫైనల్కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్ ఆదివారం జరిగింది. టీమిండియా ముందు 1096 పరుగుల భారీ లక్ష్యాన్ని వెస్టిండీస్ జట్టు పెట్టింది. టి20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ ఎప్పుడు 180లక్ష్యాన్ని చేదించి, గెలిచింది లేదు. అందులోనూ ఈడెన్ గార్డెన్స్ లో వెస్టిండీస్ జట్టు ఇప్పటిదాకా ఒక్క టి20 వరల్డ్ కప్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. అదరగొడతాడని అనుకున్న అభిషేక్ శర్మ అప్డేట్ లక్ష్యం నావల్ల కాదు అంటూ అవుట్ అయిపోయాడు. ఇరగదీస్తాడు అనుకున్న ఇషాన్ కిషన్ ఇంత టార్గెట్ ఉంటే కొట్ట లేనంటూ పెవిలి అనుకో వెళ్లిపోయారు. సూర్య మెరుపులు లేవు, తిలక్ వర్మ తెగింపు అసలు కనిపించలేదు. హార్దిక్ హడావిడి లేదు. అయినా భారత జట్టు వెస్టిండీస్ పై గెలిచింది. 2016 సెమీఫైనల్ లో ఎదురైన పరాభవానికి పదివేల అనంతరం ప్రతికారం తీర్చుకుంది. వెస్టిండీస్ జట్టుకు అడ్డుగోడలా నిలిచి, భారత జట్టుకు అద్వితీయ విజయాన్ని అందించిన సంజు సాంసన్ ఒకే ఒక్కడు. వెస్టిండీస్ జట్టు శాసించి సంజు సాంసన్ క్విజ్ లో ఉన్న, భారత జట్టు అభిమానులకు పెద్దగా విజయం సాధిస్తామని నమ్మకం లేదు. ఎందుకంటే సంజు అంటేనే ఆవేశం, దూకుడుగా ఆడుతూ వికెట్ ఎప్పుడు పారేసుకుంటారో అతనికి తెలియదు అనేది అభిమానుల నమ్మకం. టన్నుల్లో టార్గెట్ ఉన్న గుప్పెడంత లక్ లేదని, బ్యాడ్ లక్ కి బ్రాండ్ అంబాసిడర్ అంటూ సంజు సాంసన్ ని క్రీడాభిమానులు అంటుంటారు. అప్పుడెప్పుడో 2017లో అంతర్జాతీయ ఆరోగ్యపరం చేసిన సంజు టి20 వరల్డ్ కప్ మ్యాచ్ ఆడేందుకు 2026 వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. 2024 టి 20 వరల్డ్ కప్ జట్టుకు సంజు సాంసన్ ఎంపికయ్యారు కానీ ఆ టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. పూర్తిగా రిజర్వు బెంచికే పరిమితం అయ్యారు. అలాంటి సంజు సాంసన్ ఎంతో ఓపికగా, ఆవేశాన్ని డ్రెస్సింగ్ రూమ్ లో దాచేసి వచ్చినట్లుగా ఆడారు. భారీ షాట్లు ఆడాలని ఆత్రుతతో బంతిని గాల్లోకి లేపకుండా మంచి బాల్సును గౌరవిస్తూ, సింగిల్ తీశారు. తన జోన్ లో వచ్చిన పంతులను బౌండరీ అవతలకు పంపారు. 50 పంక్తులలో 12 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 97 పరుగు చేసిన సంజు సాంసన్ తన అంతర్జాతీయ కెరీర్లో బెస్ట్ ఇన్నింగ్స్ ను ఆదివారం నాడు ఆడారు. వాస్తవానికి టి20 వరల్డ్ కప్ ప్రారంభంలో సంజు సాంసన్ ని తుదిచెట్టులో ఆడించాలని ఉద్దేశం టీం ఇండియాకు లేదు. విశాల్ కిషన్ మంచి ఫామ్ లో ఉండడం, తిలక్ వర్మ రీ ఎంట్రీ ఇవ్వడంతో సంజు సాంసన్ రిజర్వు బెంచ్ కే పరిమితం కావలసి వచ్చింది. సౌత్ ఆఫ్రికా మ్యాచ్ ఓటమి తర్వాత సంజుకి తుది జట్టులో చోటు దక్కింది. ర్యాంకు సింగ్ వ్యక్తిగత కారణాలతో టీంకు దూరం కావడం కూడా సంజు సాంసన్ ని తుదిచెట్టులో ఆడించడానికి ఓ కారణం. వెస్టిండీస్తో మ్యాచ్లో సంజు సాంసన్ ఆట చూసిన తర్వాత భారత అభిమానులందరికీ ఒకటే మాట, సౌత్ ఆఫ్రికా తో మ్యాచ్లో అతని ఆడించి ఉంటే, ఫలితం వేరేలా ఉండేదని అంటున్నారు. టి20 వరల్డ్ కప్ చరిత్ర పేదలలో హాఫ్ సెంచరీ చేసిన మొట్టమొదటి భారత వికెట్ కీపర్ గా సంజు సాంసన్ నిలిచారు.

# 50 సంవత్సరాలుగా గూడాల పంపిణీ

**-ఆర్మూర్ క్షత్రియ సమాజ్ లో..**

**-అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం చిన్న బజార్ లో గల లక్ష్మీనారాయణ మందిరంలో క్షత్రియ సమాజ్ తాత్కాలిక అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగామోహన్ ఆధ్వర్యంలో క్షత్రియ కులస్తులకు 14 క్వింటాళ్ల అనుప గూడాలను సోమవారం పంపిణీ చేశారు. లక్ష్మీనారాయణ మందిరంలో ఉడికించిన గూడాలను మధ్యాహ్నం 3 గంటల నుంచి పంపిణీ ప్రారంభించారు. పట్టణంలోని క్షత్రియ కులస్తులందరూ వరుస క్రమంలో నిలబడి కౌంటర్ల వద్ద కుటుంబ సభ్యుల సంఖ్యను నమోదు చేసుకొని టోకెన్లు తీసుకున్నారు. మరో మూడు కౌంటర్లలో వరుస క్రమంలో టోకెన్లు ఇచ్చి గూడాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమ సమాజంలో 100 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా హోలీ పండుగ సందర్భంగా గుడాలను పంపిణీ చేస్తారని చెప్పారు. ఆర్మూర్, పెర్కిట్ లోని క్షత్రియ కులస్తులందరూ తమ హక్కుగా భావించి సంఘానికి వచ్చి కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి గుడాలను తీసుకొని వెళ్తారన్నారు. వందల ఏళ్ల నుంచి వస్తున్న ఆచారాన్ని ప్రతి ఏడాది హోలీ పండుగ సందర్భంగా క్షత్రియులందరికీ గూడాలను పంపిణీ చేస్తామని చెప్పారు. ఏలాంటి పోలీస్ బందోబస్తు లేకుండా క్యూలైన్లలో నిలబడి క్షత్రియ కులస్తులు ప్రశాంతంగా గూడాలను తీసుకెళ్లడం మంచి సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కాందేశ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు



పడాల్ గణేష్, వైద్య సంజయ్, యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్, దుమాని నీరజ్, కోశాధికారి కర్తన్ విశాల్, ఎన్నికల అధికారి ధమాంకర్ రవీందర్, అల్జాపూర్ చంద్రప్రకాష్, సభ్యులు బాదం రాజ్ కుమార్, బాదం రాజేందర్, సంతని విజయ్, బారడ్ కిషోర్, సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, గటడి సత్యనారాయణ, సంతనీ అశోక్, కర్తన్ రవి, దొండి ఈశ్వర్, గటడి రాజేష్, మాణిక్ ప్రవీణ్, బారడ్ బాలాజీ, ఎస్ జి రాము, శ్రీను రాజేష్, కర్తన్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత చర్యలను పాటించి, విలువైన ప్రాణాలను రక్షించుకోవాలి

**వాహనదారులకు సూచించిన సీఐ యాలాద్రి....**






**ఆలేరు మార్చి 2. (అఖండభూమి న్యూస్):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత చర్యలను పాటించి, తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని ఆలేరు సిఐ యాలాద్రి వాహనదారులకు సూచించారు. సోమవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో వాహనదారులకు రోడ్డు భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు అన్ని సమయాలలో తలకు హెల్మెట్ ధరించుకోవాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న అనేక ప్రమాదాలలో ప్రయాణికుల తలలకు బలమైన గాయాలు కావడంతో మరణించిన సంఘటనలను ప్రస్తావించారు. అన్ని అవయవాల కన్న తలకు జరిగే ప్రమాదం ఎంతో ప్రమాదకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలను నడిపేటప్పుడు తలకు హెల్మెట్, కారులో సీటు బెల్టును విధిగా పాటించి, తమ కుటుంబాలకు శోకాన్ని కలగకుండా చూసుకోవాలని కోరారు. తమ తమ వాహనాలకు ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. ఇటీవల ప్రభుత్వం సైతం హెల్మెట్ పై కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పోయుద్దనే నిబంధనలను తీసుకువచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టం పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినయ్, కానిస్టేబుల్ నవీన్, వాహనదారులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# ఇట్టేడి కుటుంబాన్ని పరామర్శించిన సుచరిత రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధి లోని కోటార్మూర్ లో దిశ దినపత్రిక నియోజకవర్గ ఇంచార్జ్ ఇట్టేడి మోహన్ రెడ్డి, అతని సోదరుడు సంజీవ్ రెడ్డిల నాయనమ్మ ఇట్టేడి నర్సు బాయ్ సోమవారం గత నెల 23న మృతి చెందగా ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుమార్తె పైడి సుచరిత రెడ్డి పరామర్శించారు. సోమవారం మోహన్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆమె వయస్సు ఎంతవరకు ఉంటుందని అడిగారు. ఆమె వెంట అంకాపూర్ సురేష్ రెడ్డి, అంకాపూర్ విజయ్ రెడ్డి, మృతురాలి కుటుంబ సభ్యులు ఇట్టేడి సాయన్న, కోడళ్ళు రాజుభాయి, సత్తెమ్మ, సాయమ్మ, కూతుళ్లు యమున, మల్లవ్వ, యాళ్ల పద్మా రెడ్డి, మనుమరాళ్లు లావణ్య రెడ్డి, పద్మరెడ్డి, అనితరెడ్డి, రజితరెడ్డి, కావ్య రెడ్డి, హారిక రెడ్డి, మిన్ను రెడ్డి, వాణి రెడ్డి తదితరులు ఉన్నారు.

# తుర్కపల్లిలో శ్రీపాదరావు జయంతి వేడుకలు



**తుర్కపల్లి మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు తాసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 91 జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పితృమూర్తి శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్య నిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# భూ భారతి చట్టం అధికారుల నిర్లక్ష్యం వల్ల

**మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** భూ సమస్యలు పరిష్కారం కాకుండా నెలల తరబడి ఆఫీసులో చుట్టూ రైతులు తిరుగుతున్నారు గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని భూ భారతి చట్టం ప్రభుత్వం తీసుకొచ్చింది అధికారులు చట్టాన్ని సరిగా అమలు చేయకపోవడం వల్ల పెట్టిన అప్లికేషన్స్ నెలలు నెలలు ఆఫీసులో చుట్టూ రైతులు తిరగాల్సి వస్తుంది పెట్టిన దరఖాస్తులను పరిశీలించి తాసిల్దార్లు రిపోర్టు పంపడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నారు దీని మూలంగా రైతుల సమస్యలు ఒక్కొక్క అప్లికేషన్ 3 నెలల నుంచి 6 నెలల సమయం కలెక్టర్ ఆఫీస్ చేరడానికి పడుతుంది కలెక్టర్ ఆఫీస్ లో నెల రెండు నెలలు సమయం తీసుకుంటుంది ఇదే విధంగా అప్లికేషన్ పరిష్కరిస్తే భూ సమస్యలు పరిష్కారం చేయడం అసంభవం కావున అధికారులు ప్రత్యేక చొరవతో భూభారతి పోర్టల్ లో వచ్చిన అప్లికేషన్స్ వెంటవెంటనే పరిష్కారం చేయాలని రెవెన్యూ యంత్రాంగాన్ని , ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**రాజపేట మార్చి 2.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంనాడు సోపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గెజిటెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులకు సమన్వయంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఒకరోజు పరిపాలన కార్యక్రమం భాగంగా విద్యార్థులు వివిధ కీలక పదవులను స్వీకరించి, విధులను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా జీ తేజస్విని, ఎంపీగా వై వర్షిత్, జిల్లా కలెక్టర్గా ఏ ప్రణీత్, జిల్లా విద్యాశాఖ అధికారిగా మహాలక్ష్మి, ఎమ్మెల్యేగా వి సంజయ్, జడ్పీటిసిగా మధార్ గౌడ్, సర్పంచుగా జి మణికంఠ, మండల విద్యాశాఖ అధికారిగా బి సంజన, ఏ ఏ పీసీ చైర్మన్గా ఎన్ నిధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# రాహుల్ గాంధీతో భేటీ అయిన పున్నా కైలాష్ నేత...!




**వికారాబాద్/నల్లగొండ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత సోమవారం నాడు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు..వికారాబాద్ లోని హరిత రిసార్ట్స్ లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాల డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి లోక్ సభ ప్రతి పక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హాజరైనారు..ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత తన కుటుంబంతో సహా హాజరై వారితో భేటీ అయ్యారు..ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు చాలా బలంగా పనిచేయాలని ప్రజలతో మమేకం అయితే పదవులు వస్తాయని నాయకుల చుట్టూ తిరిగితే రాదని స్పష్టం చేశారు..రానున్న రోజుల్లో బీసీ లకు తగు ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు,డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత సతీమణితో పాటు,కుమారుడు జయంత్ విక్రమ్ రాహుల్ గాంధీ ఛాయ చిత్రంతో కూడిన జ్ఞాపికను అందజేశారు...

# సబర్మతి రివర్ ఫ్రంట్ ను సందర్శించిన తెలంగాణ ప్రతినిధి బృందం



**హైదరాబాద్ మార్చి 2. (అఖండభూమి న్యూస్):** గుజరాత్ రాష్ట్రంలోని సబర్మతి రివర్ ఫ్రంట్ ను తెలంగాణ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్శనలో పట్టణ అభివృద్ధి, పర్యాటకం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సౌకర్యాల మెరుగుదలపై అమలు చేస్తున్న నమూనాలను ప్రతినిధి బృందం అధ్యయనం చేసింది. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక ఢ మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మదర్ డైయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా పర్యావరణ హిత సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ నగర అందాన్ని పెంచడంతో పాటు పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. నదీ తీర ప్రాంతాన్ని ప్రజలకు విశ్రాంతి, వినోదం, క్రీడల కోసం ఉపయోగపడేలా అభివృద్ధి చేశారని చెప్పారు. తెలంగాణలోని మూసీ నది వంటి ప్రదేశాల్లో ఇలాంటి ప్రాజెక్టులు అమలు చేసే విధంగా అంశాలు ఉన్నట్లు తెలిపారు. మూసి సుందరీకరణ పనులకు దోహదపడుతుందని ఆశ భావవ్యక్తం చేశారు.

# కలెక్టర్ ను సన్మానించిన వికలాంగుల సంక్షేమ సంఘం



**రాజపేట మార్చి 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గా విధులలో చేరిన అనురాగ్ జయంతిని సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ అనుబంధ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధా వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు కొడిదల నరేష్, ధరణికోట నరసింహ, ఎస్.కె షబ్బీర్, గొలనుకొండ లాలయ్య, సింగారం రమేష్, వంగాల రమేష్, జాగిలాపురం ఐలయ్య, తిప్పల రమేష్, బండారి శివకుమార్, ఎండి ఉస్మాన్, జయ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ





**ఆలేరు మార్చి 2 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంనాడు విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా, విద్యాధికారులుగా, వైద్యులుగా, కార్యాలయ సిబ్బందిగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# జగదీశ్వర్ రెడ్డిని కలిసిన బిక్షమయ్య



**గుండాల మార్చి 2. (అఖండభూమి న్యూస్):** మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేయాలని సూచించారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ పట్టుబడిన కుత్బుల్లాపూర్ తహశిల్ధార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్



Press Note No. 26 Dated: 02.03.2026

JUNIOR ASSISTANT, I/c GRAMA PAALANA OFFICER OF QUTHBULLAPUR TAHSIL OFFICE, MEDCHAL-MALKAJGIRI DISTRICT IS IN ACB NET

On 02.03.2026, the (AO) Sri. G. Ganesh, Village Revenue Officer (VRO), Quthbullapur Tahsil office, Medchal-Malkajgiri District was caught red handed by the ACB, City Range-I unit, when he demanded an amount of Rs. 20,000/- and accepted the part payment of bribe amount of Rs. 15,000/- from the complainant for doing an official favour i.e. "for processing and issuing family member certificate to the complainant. Earlier, the AO had accepted the bribe amount of Rs. 5,000/- in cash as initial payment.


The tainted bribe amount of Rs. 15,000/- was recovered from the possession of the AO at his instance. Thus, the AO performed his duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO is being arrested and produced before the Hon'ble I Addl. Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER - 1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X(formerly twitter) (@TelanganaACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
TG., Hyderabad.



**కుత్బుల్లాపూర్ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ తహశిల్ధార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు. కుటుంబ సభ్యుల సిర్టిఫికేట్ ( ఫ్యామిలీ మెంబెర్స్ సిర్టిఫికెట్ ) జారిచేసేందుకు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ( గ్రామ పాలన ఇంచార్జ్ అధికారి ) జి.గణేష్ 20.000 ( అక్షరాలా ఇరవై వేల రూపాయలు ) లంచం డిమాండ్ చేసారు. భాధితుడు 20.000 ( ఇరవై వేలు రూపాయలు ) ఇవ్వడానికి ఒప్పుకుని గతంలోనే 5,000=00 ( ఐదు వేల రూపాయలు ) ఇచ్చాడు. ఒప్పందం ప్రకారం మిగిలిన 15000=00 ( పదిహేను వేల రూపాయలు ) సోమవారం ఇస్తుండగా సిటీ రేంజ్ -1 అధికారులు గణేష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితుని నుండి 15000=00 రూపాయలు స్వాదీనము చేసుకుని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్ట్ లో హాజరు పరిచారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు స్వచ్చందంగా దైర్యంతో ముందుకురావాలని ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేసినట్లయితే టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1064 కు గాని, వాట్సాప్ నెంబర్ 9440446106 కు గాని పిర్యాదు చేయాలని అధికారులు తెలియజేసారు.

# మానవత్వం చాటిన కలెక్టర్

**ప్రజావాణిలో అర్జీదారుకు వైద్యసహాయం....**



**జనగామ మార్చి 2.(అఖండభూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాజిల్లా కలెక్టర్ గా బద్యదలు స్వీకరించిన అనంతరం తొలి సారి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ అరుదైన సంఘటన చోటు చేసుకుంది. జనగామ జిల్లాలోని కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన చెరుకు సోమనర్సయ్య తన భూ సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణికి రాగా అర్జీదారుడి చేతిపై దురదతో వాపు ఉండడాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ గమనించారు. చేతికి ఏమైందని బాధితుడిని కలెక్టర్ ప్రశ్నించగా మూడు రోజుల క్రితం చేతిపై జెర్రి పాకిందని సోమనర్సయ తెలుపడంతో అతడిని వెంటనే వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి పంపించాలని డీఎంహెచ్ వోను ఆదేశించారు. బాధితుడికి ఒక వ్యక్తిని సహాయంగా హాస్పిటల్కు పంపించి చికిత్సను అందించారు. డాక్టర్ల సూచన మేరకు అవసరమైన మందులు తీసుకున్న బాధితుడు ఆ తర్వాత మళ్లీ ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వైద్య సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత సదరు బాధితుడు వచ్చిన భూ సమస్య పై కలెక్టర్ కు అర్జీ సమర్పించి వెళ్లాడు. ఇంట్లోవారి ఆరోగ్య సమస్యల గురించి కుటుంబ సభ్యులే సరిగా పట్టించుకోని ఈ కాలంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించిన తీరును పలువురు ప్రశంసించారు.

# ఇఫ్తార్ విందులు శాంతి ప్రతీకలు

– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

– కనిమా మసీదులో ఇఫ్తార్ విందుకు హాజరు






**రాజమహేంద్రవరం మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు శాంతికి ప్రతీకలని... ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి నిదర్శనమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం స్థానిక నారాయణ పురంలోని కనిమా మదీనా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణ... దాతృత్వం... ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, వారి విద్యా ఉద్యోగ అవకాశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మైనారిటీల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రంజాన్ పండుగ ప్రజల మధ్య ప్రేమ... సోదరభావం... ఐక్యతను పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇవ్వడంతో పాటు వారి మతపరమైన ఆచారాలకు గౌరవం ఇస్తూ ప్రార్థన మందిరాల రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కాగా నగరంలోని పలు మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. నగరంలోని మసీదులు, షాధి ఖానాలకు, ముస్లిం బరియల్కు ఇప్పటికే కమిటీలు నియమించినట్టు తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాల్లోనూ ముస్లింలతో కలిసి ముందుకు నడుస్తావ ని, వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడిని, ఖమేనీ హత్యకు నిరసన



**రాజమహేంద్రవరం మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్ పై దాడిచేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరం శ్యామల సెంటర్ లో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.మధు లు మాట్లాడుతూ ఇరాన్ ప్రజలతోపాటు ఆ దేశ సుప్రీం ఖమేనీ భవనంపై దాడిచేసి, హత్యచేయడం, పాఠశాలలపై బాంబులువేసి పిల్లల్ని చంపడం సామ్రాజ్యవాద దురహంకారానికి పరాకాష్ట. ఈ దాడులు ఇరాన్ దేశ సార్వభౌమాధికారాన్ని, ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని, అన్ని అంతర్జాతీయ ఒప్పందాలను దారుణంగా ఉల్లంఘించడమే. ఈదాడులను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఇరాన్ పై దాడి అసలు లక్ష్యం గల్ఫ్ ఉన్న సహజవనరులన్నింటినీ స్వాధీనంలోకి తీసుకోవడం. అమెరికన్ సామ్రాజ్యవాదం చేసిన దురాగతాల ఫలితంగానే ఉగ్రవాద సంస్థలు పుట్టాయి. నేడు వాటిని సాకుగా చూపి వివిధ దేశాలపై దాడులు చేస్తున్నది. ఆయా దేశాల వనరులను కాపాడుకునేందుకు తమకు తోచిన రీతిలో పోరాడుతున్న ప్రభుత్వాలను బలవంతంగా లొంగదీసుకుంటున్నది. 2003లో ఇరాక్ చేతిలో అణ్వస్త్రాలున్నాయని ఆరోపించి, ఆ దేశంపై దాడిచేసి, సద్దాం హుస్సేనన్ను చంపిన అమెరికా, ఇప్పుడు ఇరాన్పై తిరిగి అదే తరహా దాడికి పూనుకుంది. పశ్చిమాసియాలో అమెరికా వందలాది సైనిక స్థావరాలు నెలకొల్పి, తమకు నిరంతర ప్రమాదాన్ని సృష్టించడాన్ని ఇరాన్ వ్యతిరేకిస్తోంది. అనేక దశాబ్దాలుగా ఇరాన్లో తమ అనుకూల, తొత్తు ప్రభుత్వాన్ని నెలకొల్పుకునేందుకు అమెరికా పూనుకుంది. తమకు లొంగని కారణంగానే ఇరాన్పై ఈ దాడులకు ప్రస్తుతం పూనుకున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ పర్యటించిన భారత ప్రధాని మోడీ నరహంతక ఇజ్రాయెల్కు మద్దతు ప్రకటించడం ద్వారా గతంలో మన ప్రభుత్వాలు పాలస్తీనాకు మద్దతుగా నిలిచిన వైఖరి నుండి పూర్తిగా వెనుదిరిగాడు. ఈ పర్యటన ముగిసిన 2 రోజుల్లోనే ఈ దాడి జరిగింది. ఇరాన్పై జరిగిన దాడిని ఖండిస్తూ భారత ప్రభుత్వం ప్రకటన చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. శాంతి కాముకులైన భారత ప్రజానీకం మోడీ తీసుకున్న వైఖరిని వ్యతిరేకించాలి. అలాగే అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని, దాని తొత్తు ఇజ్రాయెల్ని ఓడించడంలో ప్రపంచ ప్రజలంతా ఇరాన్ ప్రజలకు సంఘీభావంగా నిలవాలని పిలుపునిచ్చరు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జువ్వల రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు ఎస్ ఎస్ మూర్తి, కర్రి రామకృష్ణ, రామచంద్రరావు, సుబ్రహ్మణ్యం, నాయకులు ప్రకాష్, సిపిఐ నాయకులు కె రాంబాబు, నల్లా రామారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ లు... మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు

ఈవారం దాత స్వర్గీయ ముసిరెడ్డి ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారుడు

ముసిరెడ్డి నాగేశ్వరావు ఆర్థిక సహాయం



**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత కాత్రావులపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ ముసిరెడ్డి ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ వారం అన్న క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు, ముసిరెడ్డి శ్రీనివాస్ హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందజేశారని గత వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ రద్దు చేస్తే అప్పటినుంచి ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తొందర్లోనే ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభమవుతుందని ఈవారం 500 మందికి అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, టౌన్ టిడిపి అధ్యక్షులు పాంద్రంగి రాంబాబు, పిలా మహేష్, రాయుడు శివ, కాకరపల్లి కామేష్, కానేటి ప్రసాద్, దువ్వ మోజేష్, వెలిశెట్టి బుజ్జి, బద్ది సురేష్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.


# మాచవరం ముస్లిం కబ్రాస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి 20 లక్ష ల నిధులు మంజూరు





**మాచవరం మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** మాచవరం ముస్లిం సోదరుల కబ్రిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని ముస్లిం మైనార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా సోమవారం తెలిపారు. మాచవరం ముస్లిం సోదరులు గురజాల ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు తమ సమస్యలను వెంటనే తెలియజేయడంతో వెంటనే స్పందించి ముస్లిం మైనార్టీల సమాజం పై ఉన్న ప్రత్యేక గౌరవం ప్రేమ నిబద్ధతను మరోసారి చాటుకున్న ప్రజాహిత నాయకుడు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అని ముస్లిం సోదరులు అన్నారు గురజాల నియోజకవర్గం లో హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తున్నారు అన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో మైనార్టీ నాయకులు అమీర్ అలీ మాచవరం టిడిపి నాయకులు సయ్యద్ అబ్దుల్లా సుభాని సైదా బాజీ కాసిం ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# మహిళా చట్టాలపై విద్యార్థినులకు అవగాహన




**జి.మాడుగుల, మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల:- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జి.మాడుగుల పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిరాం పడాల్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళలపై జరిగే నేరాలు, వాటి నివారణ చర్యలు, అలాగే పోక్సో చట్టం లో ఉన్న చట్టపరమైన రక్షణల గురించి అవగాహన కల్పించారు. "గుడ్ టచ్ – – బ్యాడ్ టచ్" గురించి వివరించి, ఏదైనా అనుచిత ఘటన జరిగితే వెంటనే ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థినులలో చైతన్యం పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో న్యాయ అవగాహన, ఆత్మవిశ్వాసం పెరిగిందని ఎస్సై తెలిపారు. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాతవరంలో చెత్త సేకరణ ట్రాక్టర్లు ప్రారంభం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలో ఎం బి పట్నం చెర్లోపాలెం చమ్మచెంత వైడిపేట గునుపూడి గ్రామపంచాయతీలకు సంబంధించి నూతన చెత్త సేకరణ ట్రాక్టర్లను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్ర త పారిశుధ్య నిర్వహ ణను మరింత మెరుగు పడడానికి ఈ ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సాధనకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు ఈ సందర్భంగా కరక సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సహకరిస్తున్నందున చెత్తను సేకరించడానికి ఈ ట్రాక్టర్లు ఎంతో దోహత పడతాయని వాటిని గ్రామాలలో గల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియా నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు నాతవరం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు పైల సూరిబాబు టిడిపి యూత్ అధ్యక్షులు పోలుపర్తి సాయి మాజీ ఎంపీటీసీ ఆశపు నూకరాజు మాజీ యూత్ టిడిపి అధ్యక్షుడు శెట్టి లో వ గునుపూడి మాజీ సర్పంచ్ సుర్ల స్వామి నాయుడు గుమ్మడి కొండ టిడిపి పార్టీ అధ్యక్షులు చింతకాయల ప్రశాంత్ జనసేన నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, రైతులు డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు మండల పరిషత్ ఏవో పి పార్థసారథి మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలు..!




**నందికొట్కూరు మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకలు నందికొట్కూరు పట్టణ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి తండ్రి డాక్టర్ బైరెడ్డి.మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన చేతుల మీదుగా భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది.అనంతరం బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలో పలు రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమములు చేశారు.అలాగే నందికొట్కూరు పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు కోసం ఉచితంగా పండ్లు,బెడ్లు పంపిణీ చేశారు.అంతేకాకుండా పగిద్యాల మండలం ప్రాతకోట గ్రామంలో ఉచితంగా గుండెకు సంబంధించిన మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కిరాణం మన్సూరు,కౌన్సిలర్ నాయక్,నందికొట్కూరు పట్టణ యువజన విభాగం అధ్యక్షులు లడ్డు,వివిధ మండలాల కోఆర్డినేటర్లు,మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించలేదనడం సరి కాదంటున్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రస్తుత గ్రామపంచాయతీలో గల వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లను గౌరవించలేదని ప్రోటోకాల్ పాటించలేదని చెప్పడం సరికాదని తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరిగే సమయంలో ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముందుగా ఆ గ్రామ పంచాయితీ సర్పంచులను ఎంపీటీసీలను వార్డు మెంబర్లతో సహా పిలిచి ప్రారంభోత్సవాలలో ముందుగా కొబ్బరికాయ కొట్టి అనంతరం కూటమి నాయకులతో ప్రారంభోత్సవాలు చేయిస్తున్నారని ఎటువంటి వివక్షత లేకుండా ప్రోటోకాల్ ప్రకారం పాటించకపోతే సరికాదని కూటమి నాయకులకు అయ్యన్న పలుమార్లు హెచ్చరించారని లేనిపోని రాద్ధాంతం వైఎస్ఆర్సిపి నాయకులు చేస్తున్నారని ఆయన అన్నారు గ్రామాలలో అభివృద్ధికి సంక్షేమానికి పార్టీలకతీతంగా కలిసి రావాలని ఆయన కోరారు

# భూపాలపట్నంలో రైతులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**కిర్లంపూడి, మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.సోమవారం కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్,మండల టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూమిపై సర్వ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్లు భూపాలపట్నం ప్రసాద్,చదరం చంటిబాబు,సీనియర్ నాయకులు తూము కుమార్,కంచుమర్తి రాఘవ,పలువురు టిడిపి నాయకులు,రెవెన్యూ అధికారులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సిహెచ్.ఎర్రవరం లో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

–ప్రభుత్వ భూ సేవలు సద్వినియోగం చేసుకోవాలని హితవు

–గొలుగొండ తహశిల్దార్ కాకర నూకరాజు



**గొలుగొండ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం సిహెచ్. ఎర్రవరం గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తహసిల్దార్ కాకర నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్లు, గ్రామ విఆర్వోలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన రైతులకు పట్టాదారు పుస్తకాలను అందజేస్తూ భూ రికార్డులను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. భూమికి సంబంధించిన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ భూ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రైతులు పట్టాదారు పుస్తకాలు అందుకున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డాక్టర్ మన్నెరవీంద్రకు ప్రజా సేవలో అభినందనీయం

ప్రత్యేక వాహనం పట్టణంలో రవీంద్ర దంపతులను భారీగా జన సమూహంతో ఊరేగించారు







**యర్రగొండపాలెం మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** వై.పాలెం తెదేపా సీనియర్ నాయకుడు డాక్టర్ మన్నెరవీంద్రకు గ్రామీణ వైద్యులు(ఆర్ఎంపీలు) ఆదివారం ఘన సన్మానం చేశారు. ముందుగా ప్రత్యేక వాహనం పట్టణంలో రవీంద్ర దంపతులను ఊరేగించారు. అనంతరం వైష్ణవి హాల్లో జరిగిన సన్మాన కార్య క్రమంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి యక్కలి రాఘవులు మాట్లాడారు. గత 40 ఏళ్ల నుంచి వై.పాలెం ప్రాంతంలో పేదలకు అంది స్తున్న వైద్యసేలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ ఏఎంసీ ఛైర్మన్ చేకూరి ఆంజనేయులు, తెదేపా మాజీ అధ్యక్షులు వడ్లమూడి లింగయ్య, జిలాని, రమణారెడ్డి,యర్రగొండపాలెం ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు పి జాషువా,ప్రధాన కార్యదర్శి టీ మస్తాన్ రెడ్డి. కోశాధికారి పి ఇస్మాయిల్ ఖాన్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు ఎన్ వెంకటేశ్వర్లు. ఉపాధ్యక్షులు పి బాలకోటి పి బాలకోటి, ఇ. కోటి, కమిటీ సభ్యులు పి నరసింహులు, లక్ష్మయ్య, చిన్నబాబు, శామ్సంగ్, షేక్ షరీఫ్, రాచేటి ప్రసాద్, సుధాకర్, వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండలో నూతన చెత్త సేకరణ ట్రాక్టర్ల ప్రారంభం


స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యానికి గ్రామాల భాగస్వామ్యం అవసరం





**గొలుగొండ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని గొలుగొండ, గుండుపాల, పాకలపాడు, ఏటిగైరంపేట, కొత్తఎల్లవరం గ్రామ పంచాయతీలకు సంబంధించి నూతన చెత్త సేకరణ ట్రాక్టర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్జలపు మణికుమారి, అడిగర్ల అప్పలనాయుడు పాల్గొని జెండా ఊపి ట్రాక్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంలో ఈ ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు పంచాయతీల సర్పంచ్లు, ఎంపిటిసిలు, టీడీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్. నాగాపురంలో ఘనంగా శ్రీరామ లక్ష్మణ సమేత హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం





**గొలుగొండ మార్చి 02 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని సిహెచ్. నాగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ లక్ష్మణ సమేత హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాలు, డప్పుల మేళాలు, తాడిపెద్దుల భజన బృందాలతో గ్రామం అంతా ఊరేగింపుగా ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ పెద్దలు కొలగాని రామారావు, బొప్పన ప్రసాదు, సేనాపతి వరహాలు బాబు మాట్లాడుతూ---శ్రీవాణి ట్రస్ట్ నుంచి రూ.10 వేల విరాళం అందిందని, గ్రామస్తుల సమైక్యతతో సుమారు రూ.30 లక్షల విలువైన ఆలయ నిర్మాణం పూర్తిచేశామని తెలిపారు. పక్క గ్రామాల భక్తులు కూడా విశేషంగా విరాళాలు అందించారని, వారి పేర్లను శిలాఫలకాలపై చెక్కించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559